KANCHARLA
# మనసులో మాట
కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం
సోమవారం 1 జూన్ 2026 | పేజీలు 16

## ప్లాస్టిక్ రహిత..సుందర నగర నిర్మాణమే లక్ష్యం

- గోదావరి నదిని కలుషితం కాకుండా కాపాడుకోవడం మనందరి సమిష్టి బాధ్యత
- 'గ్రీన్ వాక్'ను జెండా ఊపి ప్రారంభించిన కమిషనర్ రాహుల్ మీనా




4



## పరిశుభ్రతే ప్రజారోగ్యానికి పునాది :మంత్రి నారాయణ

- పురపాలక సంఘాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రజల ఆరోగ్య భద్రతకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలి
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ

**అమలాపురం (మనసులోమాట) మే 31:**

పురపాలక సంఘాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ఆరోగ్య భద్రతకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పాటుపడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పిలు పునిచ్చారు.ఆదివారం అమలాపురం పురపాలక సంఘ పరిధిలో నిర్వహించిన పలు అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ..మిగతా 2లో

# గోదావరి డెల్టాకు ఖరీఫ్ సాగునీటి విడుదల

- రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందస్తు నీటి విడుదల
- గోదావరి డెల్టా రైతాంగానికి సాగునీటి వరం
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో బ్యారేజీ మరమ్మతులకు రూ.148 కోట్లు
- ధవళేశ్వరం నుంచి ఖరీఫ్ సాగునీటి విడుదల ఘనం
- మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద ఆదివారం ఖరీఫ్ సీజన్ కు సాగునీటి విడుదల కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని గోదావరి జలాలను కాలువలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ..మిగతా 2లో

## నగరంలో వినూత్న వినోద... పర్యాటక కేంద్రం

- మొత్తం రూ. 5.93 కోట్లతో 'ఆర్ ప్లే' టూరిజం హబ్‌కు శ్రీకారం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- రూ.2 కోట్లతో తొలి దశ ప్రారంభం



2

## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

### కంచర్ల మీడియా గ్రూప్ ఎండీ అచ్యుతరావు



2

# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

- కంచర్ల మీడియా గ్రూప్ ఎండీ అచ్చుతరావు

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 31 :**

ప్రభుత్వానికి, సమాజానికి జర్నలిస్టులే వారధులని, అటువంటి వారి సంక్షేమమే లక్ష్యంగా కంచర్ల మీడియా గ్రూప్ ను ఏర్పాటు చేయడమైనదని మేనేజింగ్ డైరెక్టర్ కంచర్ల అచ్యుతరావు తెలిపారు. విజయనగరంలోని ఒక ప్రైవేటు హోటల్ ఆదివారం కంచర్ల మీడియా గ్రూప్ కు చెందిన 'మనసులో మాట' దినపత్రిక ఉత్తరాంధ్ర విలేకరుల ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అచ్చుతరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విలేకరుల పాత్ర ఎనలేనిదన్నారు. సమాజానికి కళ్లు, చెవులు వాళ్లేనని, అటువంటి వ్యక్తులు క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందన్నారు. సమాజ బాగు కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనునిత్యం పరితపిస్తున్న విలేకరుల వ్యక్తిగత జీవితాలు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో వారికి కొంత చేదోడుగా ఉండేందుకు తన వంతుగా ఏదో చేయాలనే తపనతో ఈ రంగంలో అడుగు పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే కంచర్ల టీవీ, మనసులో మాట దినపత్రిక రూపకల్పన జరిగిందన్నారు. విలేకరులందరూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో పనిచేస్తూ సమాజాభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అటువంటి విలేకరుల సంక్షేమానికి తానెప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర బ్యూరో చీఫ్ జోగినాయుడు మాట్లాడుతూ విలేకరులు సమాజ శ్రేయస్సుతో పాటు, సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. మనసులో మాట విజయనగరం జిల్లా ప్రతినిధి టి.వి. రమణమూర్తి మాట్లాడుతూ తాము చేస్తున్న సంస్థ అభివృద్ధికి అహర్నిశలూ కృషి చేయడం ద్వారా తమ అభివృద్ధికి రాచబాట వేసుకోవచ్చని తెలిపారు. సమావేశం చివరిలో విలేకరులకు ఎమ్డీ అచ్చుతరావు సత్కరించారు. విలేకరుల సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్డీ అచ్చుతరావును విలేకరుల బృందం సముచిత రీతిన సన్మానించింది. ఈ సమావేశంలో విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన ప్రతినిధులు, విలేకరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రజారోగ్యానికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

ఎంపి జి. హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ప్రముఖ నాయకులు మెట్ల రమణబాబు తదితరులతో కలిసి మంత్రి ఈ కార్య క్రమాలను ప్రారంభించారు.ముందుగా మున్సిపల్ సాధారణ నిధులు రూ. 2.50 కోట్లతో ఎర్ర వంతెన నుండి నల్ల వంతెన వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం పనులను అధికారికంగా ప్రారం భించారు.మున్సిపల్ పార్కు వద్ద మే 22 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆపరే షన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు.ఇందులో భాగంగా కాలువల పూడికతీత పనులను ఆయన స్వయంగా ప్రారం భించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్లాస్టిక్ రహిత, పర్యావరణ అనుకూల సాంకేతికతతో తయారు చేసిన బయో డీగ్రేడబుల్ టీ కప్పు లను మంత్రి ఆవిష్కరించి, ప్లాస్టిక్ నివా రణపై అవగాహన కల్పించారు.స్థానిక మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన మంత్రి, అక్కడ సరికొత్త ప్లాస్మా టెక్నాలజీ ద్వారా తడి, పొడి చెత్తను బూడిదగా మార్చే అత్యాధునిక విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాంకేతికత పనితీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఆర్డిఓ జి మమ్మీ తాహసిల్దార్ దివాకర్ మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్, స్థానిక వార్డు సభ్యులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, పురపాలక సంఘ అధి కారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి డెల్టాకు ఖరీఫ్ సాగునీటి విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాల మేరకు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే గోదావరి డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తూర్పు డెల్టా కాలువ ద్వారా సుమారు 85 వేల ఎకరాలకు, నిడదవోలు, కొవ్వూరు కాలువల ద్వారా మరో 41 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నదని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతులు నాట్లు ముందుగానే వేసుకుని పంటలను రక్షించుకోవాలని సూచించారు. ముందస్తు నీటి విడుదల వల్ల పంట త్వరగా చేతికొచ్చి రైతులు నష్టాల నుంచి బయటపడతారన్నారు. గత ప్రభుత్వం గోదావరి డెల్టాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల మరమ్మతులకు నిధులు కేటాయించలేదని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. కాలువల మరమ్మతుల కోసం మరో రూ.13 కోట్లు విడుదల చేసి, సాగునీటి సంఘాల ద్వారా 80 శాతం పనులు చేపట్టినట్లు వెల్లడించారు.రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు నెలల తరబడి చెల్లింపుల కోసం ఎదురుచూడాల్సి వచ్చేదని, ప్రస్తుతం రైతు కేంద్రిత పాలన సాగుతోందన్నారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ మాట్లాడుతూ రైతు బాగుంటే గ్రామం, రాష్ట్రం, దేశం బాగుంటుందనే సిద్ధాంతంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. రైతులకు ముందస్తుగా సాగునీరు అందించడం ప్రభుత్వం రైతుల పట్ల కలిగిన నిబద్ధతకు నిదర్శనమన్నారు.



కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యారేజ్ మరమ్మతులు, కాలువల పునరుద్ధరణ పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ నీటి విడుదల ద్వారా కాకినాడ జిల్లా పరిధిలో 1,37,838 ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి రానుందని తెలిపారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌లో 117 గేట్లను కొత్తవిగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు.

ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తగ్గించి రైతులకు మేలు చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి విడుదలకు వార్షిక ప్రణాళిక రూపొందించిన ముఖ్యమంత్రి నిర్ణయాల ఫలితంగానే నేడు ధవళేశ్వరం నుంచి నీటి విడుదల జరుగు తోందన్నారు. 1847లో గోదావరి ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సర్ ఆర్థర్ కాటన్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాల పరిరక్షణ కోసం పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో రూ.100 కోట్ల నిధుల కేటాయింపుకు హామీ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ మురళీ కృష్ణ రాజు, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, చీఫ్ ఇంజనీర్ చినబాబు, ధవళేశ్వరం ఎస్ఈ జీ శ్రీనివాస్ రావు, హెడ్ వర్క్స్ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ రామ కృష్ణ, విజ్జేశ్వరం ఈఈ రమేష్ బాబు, రైతులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విజ్జేశ్వరం గ్రామంలో నిర్వహించిన ఖరీఫ్ సాగునీటి విడుదల కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 1100 టోల్‌ఫ్రీతో ఫిర్యాదుల స్వీకరణ

- **రేపు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ**
- **ప్రజలకు అందుబాటులో 1100 టోల్ ఫ్రీ నెంబర్**
- **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూ సంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు జూన్ 1వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే డివిజన్ స్థాయిలో డివిజనల్ పరిపాలన అధికారులు, మండల స్థాయిలో తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల వినతులను స్వీకరిస్తారని తెలిపారు.



ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయాల్లో నేరుగా అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. అదే విధంగా, ప్రజలు meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించిన సమాచారం, ఫిర్యాదుల వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం 95523 00009 నెంబరుకు ఫిర్యాదులు పంపి పౌర సేవలు పొందవచ్చని వెల్లడించారు.

### నగరంలో వినూత్న వినోద...

# పర్యాటక కేంద్రం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

నగర అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. 1వ డివిజన్ సైక్లోన్ కాలనీ సమీపంలోని గెయిల్ కార్యాలయం వెనుక ఉన్న కార్పొరేషన్ స్థలంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'ఆర్ ప్లే' ప్రాజెక్టుకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శంకుస్థాపన చేశారు. తొలి దశలో రూ.2 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ సంస్థ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. నగర ప్రజలకు... ముఖ్యంగా చిన్నారులకు వినోదంతో పాటు పర్యాటక ఆకర్షణలను అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు చెప్పారు. మొత్తం రూ.5.93 కోట్లతో మూడు దశల్లో అమలు చేయనున్న ఈ ప్రాజెక్టులో తొలి దశగా స్ప్లాష్ పూల్, ఆప్టికల్ ఇల్యూజన్ బ్లాక్, మిర్రర్ మేజ్, హాంటెడ్ హౌస్ వంటి నాలుగు ప్రత్యేక ఆకర్షణలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాజమహేంద్రవరం పేరును ప్రతిబింబించేలా 'ఆర్ ప్లే'గా నామకరణం చేసిన ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో నగరానికి ప్రత్యేక టూరిజం హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మనసులో మాట

# టీడీపీ మహిళా పక్షపాతి

- **ఎమ్మెల్యే చినరాజప్ప**

**పెద్దాపురం (మనసులోమాట), మే 31:**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్ టి రామారావు నుండి మహిళా పక్షపాతిగా, మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఆదివారం పెద్దాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు రాజు అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యూత్ ఐకాన్ మంత్రి నారా లోకేష్ కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పించడం విశేషం అన్నారు. మహానాడు సాక్షిగా మహిళలకు 33% సీట్లు కేటాయిస్తామంటూ మంత్రి లోకేష్ సంచలనాత్మక ప్రకటన చేయటం మహిళల పాలిట వరమన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలకు 33% సీట్లు కేటాయిస్తారని, ఇది మహిళల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న సిద్ధ శుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ అయిన అవ్వకపోయినా రోనన్న ఎన్నికల్లో 33% స్థానాలు మైండ్లకు రిజర్వేషన్ చేయటం జరుగుతుందని చినరాజప్ప తెలిపారు. మహిళలు, యువత రాజకీయ రంగంలో రాణించాలని సూరిబాబు రాజు కోరారు.

# ఆహ్లాదకరంగా పార్కుల అభివృద్ధి

- **-ప్యాకేజీ -3 లోని పార్కులను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**





నగర ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందించేలా.. మున్సిపల్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. స్థానిక ఇంజనీరింగ్ అధికారులతో కలసి ప్యాకేజీ3 లోని పార్కులను పరిశీలించారు. సింహాచల నగర్ పార్క్, గాంధీపురం 4 లోని పార్కు, సుబ్బారావు పేట పార్కు, నారాయణపురం మున్సిపల్ పార్కు, ఆవాస పార్కు, జనార్ధన్ నగర్ పార్కులను సందర్శించి.. ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది వాకింగ్ చేయడానికి అనుకూలంగా, ఇతరులను దాటుకుని వెళ్లడానికి తగినంత స్థలం ఉండేలా వాకింగ్ ట్రాక్ లను విశాలంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కులోనూ కనీస వసతులు ఉండేలా చూడాలని.. త్రాగునీరు, టాయిలెట్లు, లైటింగ్, ప్రహరీ, గేటు, సేదదీరడానికి బెంచీలు, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ ఉండేలా చూడాలన్నారు. అలాగే పార్కు విస్తీర్ణం, అనుకూలతను బట్టి షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టు, జిమ్ పరికరాలు, పిల్లల ఆట పరికరాలు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి వేళల్లో పార్కు సురక్షితంగా ఉండేందుకు విద్యుత్ దీపాలు ఉండాలన్నారు. అదేవిధంగా ప్రజలను భాగస్వాములను చేసి పార్కు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఈఈ మాధవి, ఏడీహెచ్ అనిత, ఏఈ సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# పాఠశాలకు ఆర్వో ప్లాంట్ బహుకరించిన పూర్వ విద్యార్థులు

**రౌతులపూడి(మనసులో మాట), మే 31:**

తమ చదువుకున్న స్కూలుకు ఏదో ఒక మంచి పని చేయాలని ప్రతి విద్యార్థికి ఉంటుంది ఆ కలని నెరవేర్చుకున్నారు రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001లో పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. తమ స్కూల్లో గడిపిన క్షణాలను నెమరు వేసుకుంటూ తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు తమ చదివిన స్కూలుకు ఉపయోగపడే విధంగా ఆర్వో వాటర్ ప్లాంట్ ను వితరణ చేశారు. ఈ ప్లాంట్ ను వాళ్ల గురువులు సీతారామయ్య, గాడి కొండబాబు, చేతులు మీదుగా ప్రారంభించారు. స్నేహితులతో ఆనందంతో గడిపారు. తమ పాఠశాలలో 10వ తరగతి చదివి 25 సంవత్సరాలు ఆయన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని ఇజ్జపు వీర్రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి శ్రీను, శేఖర్, తంటపురెడ్డి నాగరాజు, గొల్లు గోపినాథ్, మరియు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 10న 'గాంధీపురం కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ' ఎన్నికలు

- **ఎన్నికల షెడ్యూల్ విడుదల**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

రాజమహేంద్రవరం నగరంలోని 'ది గాంధీపురం బిల్డింగ్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్' కు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయింది. రహస్య బ్యాలెట్ విధానంలో నిర్వహించే ఈ ఎన్నికలు జూన్ 10న నిర్వహించనున్నట్టు ఎలక్షన్ ఆఫీసర్, డిప్యూటీ రిజిస్ట్రార్ వై ఉమా మహేశ్వర రావు తెలిపారు. ఆయన విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం..నేటి (సోమవారం) ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకూ నామినేషన్ ఫారమ్స్ ఇవ్వండి, అదే రోజు స్వీకరిస్తారు. జూన్ 2న నామినేషన్ల పరిశీలన, 3న నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు. జూన్ 10న ఎన్నికలు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకూ కొనసాగుతాయి. అనంతరం ఓట్ల లెక్కింపు, ఎన్నికైన విజేతలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారి వై ఉమామహేశ్వరరావు ఎన్నికల షెడ్యూల్ లో పేర్కొన్నారు. ఈ సొసైటీ [illegible]



# సూరంపాలెంలో పవర్‌గ్రిడ్ సూవా కార్యక్రమాలు

**గండేపల్లి (మనసులో మాట) మే 31:**



కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సి ఎస్ ఆర్ ) భాగంగా పవర్‌గ్రిడ్ సూరంపాలెం బృందం శనివారం వినూత్న సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. స్థానిక సూరంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పవర్‌గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛభారత్ శ్రమదానం' నిర్వహించడంతో పాటు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కూడా చేదోడుగా నిలిచారు. అదేవిధంగా ఆసుపత్రి లోపల, బయట పేరుకుపోయిన పాత వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తాచెదారాన్ని సిబ్బంది పూర్తిగా తొలగించారు. ముఖ్యంగా వర్షాకాలం ముందు వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు, ఆవరణలో దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలను, పొదలను తొలగించారు. అనంతరం దోమలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. జెడ్పీ హైస్కూల్‌కు నూతన శోభ నాణ్యమైన విద్యే లక్ష్యంతో వైద్యంతో పాటు విద్యకు కూడా పవర్‌గ్రిడ్ సంస్థ పెద్దపీట వేసింది. ఇందులో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో పెయింటింగ్ పనులు చేపట్టారు. పాతబడిపోయిన స్కూల్ గోడలకు రంగులు వేయించి, పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పవర్‌గ్రిడ్ ఇన్‌ఛార్జ్, డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం కూడా ఎంతో అవసరమని, అందుకే ఈ పెయింటింగ్ బాధ్యతను తీసుకున్నామని తెలిపారు. ఈ నూతన వాతావరణం వందలాది మంది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మెరిసిన విద్యార్థులకు సత్కారం ఇదే వేదికపై, ఇటీవల విడుదలైన టెన్త్ బోర్డు పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల కీర్తిని పెంచిన విద్యార్థులను డీజీఎం పవన్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశ వ్యాప్తంగా ఉన్న అన్ని పవర్‌గ్రిడ్ కేంద్రాల పరిధిలో 'స్వచ్ఛత'తో పాటు విద్యా, వైద్య రంగాల పురోగతికి మేము నిరంతరం ఒక బాధ్యతగా సేవలందిస్తున్నాము. సమాజ శ్రేయస్సుకు కట్టుబడి ఉండటంలో మా వంతు పాత్ర పోషిస్తున్నందుకు గర్వంగా ఉంది. పవన్ కుమార్ (డీజీఎం )శ్రమించిన ఉద్యోగులు, డ్రైవర్లు ఈ పారిశుద్ధ్య, సేవా కార్యక్రమాల్లో పవర్‌గ్రిడ్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఊరి బాగు కోసం ఇంతగా శ్రమించిన పవర్‌గ్రిడ్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గౌరీశంకర ఆలయంలో పౌర్ణమి పూజలు



**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 31 :**

పెంటపాడు కోనేరు చెరువు గట్టున వేంచేసియున్న శ్రీ గౌరీ శంకర ఆలయంలో ఆదివారం పంచామృత, వివిధ మంగళ ద్రవ్యాలతో మంగళ గౌరీ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా అభిషేకాలు జరిపినట్లు ఆలయ ప్రతినిధులు కిలపర్తి వెంకటరావు, దాసరి అప్పన్న, దాసరి కృష్ణవేణి తెలిపారు.

ఈ సందర్భంగా మహిళలు లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అఖండ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. భక్తులు విరివిగా తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న మాట్లాడుతూ స్వామి, అమ్మవారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నక్కా శివ, బండారు వెంకటరావు, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం( మనసులోమాట) మే:31**

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెనల్ సిస్టం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఅర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపడుతు న్నున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టరేట్, గోదావరి భవన్ నందు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. అదేవిధంగా డివిజనల్, మండలస్థాయి లో రెవెన్యూ క్లినిక్ లు నిర్వ హించనున్న ట్లు వివరించారు. ప్రజలు తమ రెవెన్యూ అర్జీలను ఈ క్లినిక్లలో అందజేయాలని సూచించారు. అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆ ప్రక టన ద్వారా సూచించారు.

# ఎల్‌నినో అవగాహన

## పాఠ్య పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**పిఠాపురం( మనసులో మాట) మే 31:**



కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీపీఎంల ఆధ్వర్యంలో వాతావరణ మార్పులపై రూపొందించిన 'ఎల్‌నినో' ప్రత్యేక పాఠ్య పుస్తకాన్ని ఆదివారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో వల్ల ప్రకృతిపై పడుతున్న ప్రభావాలు మరియు వ్యవసాయ రంగంలో రైతులకు ఎదురవుతున్న సవాళ్లపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు, సాగులో నష్టాలను నివారించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరియు పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పి.రాయవరం జనసేన పార్టీ నాయకుడు కారపురెడ్డి వెంకటేష్, వాతావరణ విభాగపు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత..సుందర నగర నిర్మాణమే లక్ష్యం

- గోదావరి నదిని కలుషితం కాకుండా కాపాడుకోవడం మనందరి సమిష్టి బాధ్యత
- 'గ్రీన్ వాక్'ను జెండా ఊపి ప్రారంభించిన కమిషనర్ రాహుల్ మీనా




**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

గోదావరి నదిని కాలుష్యం బారిన పడకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్', 'నా ఘాట్ - నా బాధ్యత' సంయుక్త కార్యాచరణలో భాగంగా ఆదివారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి రివర్ ఫ్రంట్ వరకు చేపట్టిన 'గ్రీన్ వాక్'ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం గోదావరిని కాపాడుకుందాం' అంటూ నినాదాలు చేశారు. ప్రతి దుకాణం వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. రాజమహేంద్రవరం లాంటి చారిత్రాత్మక నగరాన్ని ప్లాస్టిక్ బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేయడం వల్ల డ్రెయినేజీ వ్యవస్థ దెబ్బతింటోందని.. ముఖ్యంగా గోదావరిలో షాంపు కవర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు కలవడం వల్ల నదీ జలాలు తీవ్రంగా కలుషితమవుతున్నాయని వివరించారు. కావున నదీ పరిరక్షణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని దుకాణదారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నియమ నిబంధనల దృష్ట్యా.. కవర్లు ఇవ్వబడవని దుకాణాల వద్ద బోర్డులు పెట్టవలసిందిగా కోరారు. అటువంటి దుకాణాలకు నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ఒక సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ రాజమహేంద్రవరాన్ని సాధించగలం..

నగర పరిశుభ్రత పెంపునకు, ఘాట్ల పరిశుభ్రతకు తమ వంతు బాధ్యతగా సహకరిస్తూ.. స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సంతోషకరమని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన స్వచ్ఛ రాజమహేంద్రవరాన్ని సాధించగలమని ఈ సందర్భంగా అన్నారు. ఇందులో భాగంగా స్థానిక ప్రజలు, యాత్రికులు ప్లాస్టిక్ వ్యర్థాలు, సబ్బులు, షాంపులు, పాత బట్టలు నదిలో వేయకుండా, ఘాట్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అలాగే పరిశుభ్రతను ఒక ఉద్యమంగా మార్చేందుకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే బృహత్తర కార్యక్రమాన్ని నాలుగు వారాల పాటు నిరంతరాయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని కమిషనర్ అన్నారు. ఇందులో భాగంగా రెండవ వారం మురుగు కాలువలలో పేరుకుపోయిన పూడిక, చెత్తా చెదారాన్ని తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ఇదే సమయంలో డ్రెయిన్లలో చెత్త వేయడం వల్ల కలిగే నష్టాలపై వార్డుల వారీగా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

'ఆపరేషన్ క్లీన్ స్వీప్' డ్రైవ్ ద్వారా నగరంలోని అన్ని వీధులను సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు కమిషనర్ తెలిపారు. కేవలం ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా, స్వచ్ఛంద సంస్థలు మరియు నగర ప్రజల భాగస్వామ్యంతోనే ఇది విజయవంతం అవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ ఏ వినూత్న, ప్రజారోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ ఆపరేటర్లు.. కోర్టు కానిస్టేబుళ్ల పని తీరుపై జిల్లా ఎస్పీ సమీక్ష

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**



తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ జిల్లాలోని పోలీసు స్టేషన్లకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లు, కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నిర్వహించాల్సిన డేటా ఎంట్రీ, కేసుల రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ నమోదు, డిజిటల్ డాక్యుమెంటేషన్, కోర్టు కేసుల పురోగతి, సమన్లు, వారెంట్ల అమలు, పెండింగ్ కోర్టు వ్యవహారాలపై సమీక్షించారు. కోర్టు కానిస్టేబుళ్లు కేసుల విచారణలో కీలక పాత్ర పోషిస్తారని, సమన్లు వారెంట్ల అమలు, సాక్షుల హాజరు, కేసు డాక్యుమెంట్ల సమర్పణ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులు, కోర్టు సిబ్బందితో సమన్వయం పెంపొందించడం ద్వారా కేసుల కన్విక్షన్ రేటును గణనీయంగా మెరుగుపరచవచ్చని సూచించారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్లు పోలీసు స్టేషన్లలో డేటా నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టి, సీసీటీఎన్ఎస్, ఇతర సాంకేతిక వ్యవస్థల వినియోగంలో ఎటువంటి లోపాలు లేకుండా పనిచేయాలని ఆదేశించారు. డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా పోలీసింగ్‌లో పారదర్శకత, పనితీరు మరింత మెరుగుపడుతుందని ఎస్పీ తెలిపారు.

# మహిళ కడుపులో రెండు కేజీల కణితి తొలగింపు

- వేద ఆసుపత్రిలో చికిత్స చేసిన వైద్యురాలు లక్ష్మీ మృదుల

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**



రాజమహేంద్రవరం 'వేద' హాస్పిటల్స్ ప్రముఖ గైనకాలజిస్టు మృదుల ఒక మహిళ కడుపులో పెరిగిన రెండు కేజీలకు పైగా బరువన్న కణితిని శస్త్ర చికిత్స చేసి తొలగించారు. విశాఖపట్నం సీతమ్మ దారకు చెందిన 45 సంవత్సరాల కే అప్పలకొండ గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతోంది. తోగమ్మిలో ఉంటున్న తన సోదరి ద్వారా అప్పలకొండ రాజమహేంద్రవరం వేద హాస్పటల్ ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీ మృదులని సంప్రదించారు. వైద్య పరీక్షలు నిర్వహించి కణితి ఉన్నట్టు గుర్తించారు. శాస్త్ర చికిత్స చేసి కణితిని తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ మృదుల మాట్లాడుతూ కణితి తొలగించక ముందు ఆమె అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని..ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆర్జవం.. సంచలన తెలుగు దిన పత్రిక



## రైతులకు సాగు నీరు అందించటమే ప్రభుత్వ ధ్యేయం

**నిడదవోలు (మనసులో మాట)మే 31:**

నిడదవోలు నియోజకవర్గం విజ్జేశ్వరం గ్రామం వద్ద బ్యారేజీ నుంచి ఖరీఫ్ సాగు అవసరాల కోసం సాగునీటిని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గోదావరి డెల్టా రైతులకు సకాలంలో సాగునీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు ఆలస్యం చేయకుండా వరి నాట్లు ప్రారంభించి ఖరీఫ్ సీజన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో గోదావరి డెల్టా, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నిర్వహణ నిర్లక్ష్యానికి గురైందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బ్యారేజీ గేట్ల మరమ్మతులు మరియు ఆధునికీకరణ పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.148 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

- **కౌన్సెలింగ్ నిర్వహించిన తూర్పు గోదావరి జిల్లా పోలీసులు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తుల కోసం కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. నేరాలకు దూరంగా ఉండాలి, సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెడు వ్యసనాలను మాని, మంచి నడవడికను అలవర్చుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల కు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, క్రైమ్ సస్పెక్ట్‌ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎటువంటి గొడవలు, నేరాలలో పాల్గొన్నా వెంటనే లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మహిళల చేతుల్లో ఆర్థిక శక్తి

- **స్వయం ఉపాధికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చేయూత**
- **ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే మహిళలకు అండగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్**
- **నైపుణ్య శిక్షణతో ఉపాధి – రుణ సదుపాయాలతో అభివృద్ధి**


**కాజులూరు, మనసులో మాట, మే 31**

మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవాలని, స్వయం ఉపాధి ద్వారా ఆదాయ మార్గాలను సృష్టించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. మహిళా ఆర్థిక సాధికారత లక్ష్యంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఆదివారం మండలం లోని గొల్లపాలెంలో నిర్వహించిన మహిళా ఉపాధి అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మాట్లాడిన వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించే వివిధ రంగాల్లో ఉచిత శిక్షణలు అందించడంతో పాటు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఉపాధి కోసం చిన్న వ్యాపారం ప్రారంభించాలనే ఆసక్తి ఉన్న మహిళలు ముందుకు వస్తే వారికి తగిన శిక్షణ, సలహాలు, ఆర్థిక మార్గదర్శకత్వం అందజేస్తామని చెప్పారు. స్వయం ఉపాధి ప్రయాణంలో ప్రతి అడుగులోనూ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అమరావతి నుంచి సెల్‌ఫోన్ ద్వారా తన సందేశాన్ని అందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ మహిళల ఆదాయ వనరులు పెంచే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. "మహిళా అడ్డా" కార్యక్రమం ద్వారా ఉపయోగంలో లేని భవనాలను మహిళల ఉపాధి కేంద్రాలుగా అభివృద్ధి చేసే ప్రణాళిక రూపొందించామని చెప్పారు. వివాహాలు, శుభకార్యాలు, వేదుకలకు సంబంధించిన డెకరేషన్, క్యాటరింగ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో మహిళలకు ప్రత్యేక శిక్షణ అందించి ఆదాయ అవకాశాలు కల్పిస్తామని వివరించారు. మహిళలు తమ అభిరుచికి అనుగుణంగా ఎంచుకున్న రంగంలో ఇంటి నుంచే వ్యాపారం నిర్వహించుకునేలా అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ సోదరి శ్రీ సత్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఫౌండేషన్ పనిచేస్తోందని పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉపాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మరింత మందికి చేరువవుతామని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్లు, చిన్న పరిశ్రమలు, వ్యాపారాల ఏర్పాటుకు అనువైన స్థలాలు గుర్తించి మహిళలకు అందుబాటులోకి తీసుకురావడంలో మంత్రి సుభాష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కాజులూరు మండల అధ్యక్షుడు చావ్వాకుల నారాయణ మూర్తి, అన్యం శ్రీరామ్, బంధనపూడి మాజీ సర్పంచ్ దేగల తిరుమల వేణి దేగల నాగేంద్ర సలాది నానాజీ స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అంబులెన్స్ సిబ్బంది తీరుపై ప్రజలు ఆగ్రహం



సామర్లకోట (మనసులో మాట) మే31; సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఒక మహిళను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లేందుకు అంబులెన్స్ సిబ్బంది నిరాకరించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పులి ఉమారాణి అనే మహిళ అనారోగ్యానికి గురికావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించారు. కాకినాడకు తీసుకువెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో, బాధిత కుటుంబ సభ్యులు108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. ఆసుపత్రిలో బాధిత మహిళ కొంత కోలుకుంది. అంబులెన్స్ వచ్చిన తర్వాత నరుసు ఆ పేషెంట్ ని చూసి, కాకినాడ తీసుకు వెళ్ళేందుకు నిరాకరించడంతో వివాదం ఏర్పడింది. అంబులెన్స్ సిబ్బంది తీరు పట్ల స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఆసుపత్రి వైద్యులు హెచ్చరించడంతో కాకినాడకు తీసుకువెళ్లడం జరిగింది. కానీ అంబులెన్స్ సిబ్బంది తీరు పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరాగం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలకు కోరుతున్నారు.

# ఎముకల బలం నిర్ధారణకు పరీక్ష

- **పూలే సామాజిక చైతన్య వేదిక, కేఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

రాష్ట్రపిత జోతిబా పూలే ద్విశత సంవత్సర వేడుకల్లో భాగంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సారథ్యంలో పూలే సామాజిక చైతన్య వేదిక, కేఎస్ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎముకల బలం (బీఎండీ) నిర్ధారణకు ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందచేశారు. న్యూరో పరీక్షలు కూడా చేశారు. గోదావరి గట్టున ఉన్న పూలే అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఇన్నీసుపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు (బాబు) ప్రారంభించారు. బీఎండీ పరీక్షల 1వ విభాగాన్ని కేఎస్ఆర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ కొమ్మ శ్రీనివాసరావు, 2 వ విభాగాన్ని నల్లం శ్రీను, న్యూరో పరీక్షల విభాగాన్ని డాక్టర్ కొమ్మ సుస్మిత ప్రారంభించారు. ఈ సందర్భంగా పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నయనాల కృష్ణారావు మాట్లాడుతూ పూలే ద్విశత సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రతి నెల ఒక సామాజిక సేవా కార్యక్రమం చేపడుతున్నామని, ఈ నెలలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని చెప్పారు. డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ బీఎండీ పరీక్షల వల్ల ఎముకల బలహీనతను ముందుగానే గుర్తించి సరైన కాల్షియం, విటమిన్‌డీ చికిత్స అందించవచ్చని, తద్వారా వృద్ధాప్యంలో ఎముకల సమస్యలను తగ్గించవచ్చన్నారు. 45 సంవత్సరాలు పైబడిన మహిళలు, 50 సంవత్సరాలు దాటిన పురుషులు బీఎండీ పరీక్షలు చేయించుకోవాలని, అలాగే తరుచూగా మెడనొప్పి నడుం నొప్పి, కీళ్ళ నొప్పులు, కాల్షియం లోపం ఉన్నవారు, థైరాయిడ్, షుగర్, కిడ్నీ సమస్యలు, పొగతాగడం, మద్యం సేవించే అలవాటు ఉన్నవారు ఈ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. డాక్టర్ కొమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎముకలు బలంగా ఉండాలంటే గుడ్లు, పాలు, పెరుగు, పన్నీరు, రాగిజావ, నువ్వులు, బాదం, వేరుశెనగలు, చిన్న చేపలు ఆహారంలో భాగం చేసుకోవాలని, అలాగే గొంగూర, పాలకూర, తోటకూర, బచ్చలికూర, మునగాకులు కూరల్లో తీసుకోవాలని, ప్రతి రోజు 15 నుంచి 20 నిముషాలు సూర్య రశ్మి తగిలేలా చూసుకుంటే విటమిన్‌డి లభిస్తుందని ఆయనవివరించారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో రాజమండ్రి నగరం, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ కొమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు, డీ విటమిన్, కాల్షియం మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేఎస్ఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఉజ్వల్, కేకే సంజీవరావు, మాజీ కార్పొరేటర్ మాటూరి రంగారావు, డాక్టర్ బళ్ళ శ్రీనివాసరావు, కొంకి రమేష్, సీహెచ్ సుబ్బారావు, దాలిపర్తి వేమన, మలసాని శ్రీనివాస్, సప్పా వెంకటరమణ, నల్లం ఆనంద్ కుమార్, బొట్టా వీరబాబు, జేవీవీ సత్యనారాయణ, కొమ్మ రమేష్, రేలంగి శేఖర్, అత్తిలి శ్రీను, పీఎఫ్ రవి, నెల్లి సర్వేశ్వరరావు, కొప్పిశెట్టి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల విస్తరణలో అడ్డువచ్చిన ఆక్రమణలన్నీ తొలగిస్తాం

- ఎవరికీ మినహాయింపు ఇవ్వం..
- వీరవరంలో సబ్ స్టేషను నిర్మిస్తాం..
- రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**


కోట్లాది రూపాయలతో కడియం మండల వ్యాప్తంగా జరుగుతున్న రోడ్ల విస్తరణ పనుల్లో అడ్డువచ్చిన ఆక్రమణలన్నీ తొలగించి తీరుతామని, ఎవరికీ మినహాయింపు ఇచ్చేది లేదని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. కడియం వీరవరం రోడ్డు విస్తరణలో ఆక్రమణల తొలగింపుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆదివారం ఆయన ఆయా ప్రదేశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా దోసాలమ్మ కాలనీ జంక్షన్‌లో విపరీతంగా ఉన్న ఆక్రమణలన్నీ పూర్తి స్థాయిలో తొలగించాలని తహసీల్దార్ సునీల్ కుమార్ కు ఆదేశించారు. దోసాలమ్మ కాలనీ వైపు, అలాగే వీరవరం రోడ్డులో ఉన్న ఆక్రమణలను ఆయన పరిశీలించారు. రోడ్డు విస్తరించినప్పటికీ ఈ ఆక్రమణల వల్ల వాహనాలు కనిపించే పరిస్థితులు లేవని, ఏ ఒక్క ఆక్రమణ ఉండటానికి వీల్లేదన్నారు. అందుకు ఎవరి రికమండేషన్లు పట్టించుకోవద్దని సూచించారు. రోడ్ల విస్తరణకు కావాల్సినన్ని నిధులు ఈ రెండేళ్ల కాలంలో సమకూర్చానని, ఇలాంటి ఆక్రమణల వల్ల ఈ రోడ్లు వేసినా




ఆశించిన ప్రయోజనం ఉండదన్నారు. దోసాలమ్మ కాలనీ నాలుగు రోడ్ల జంక్షన్ సంపూర్ణ మార్పులు జరగనున్నాయన్నారు. ఈ కాలనీని అనుకుని దాత ఇచ్చిన స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. మండలంలో విద్యుత్తు సమస్యలు పూర్తి స్థాయిలో లేకుండా చేయడానికి వీరవరంలో సబ్ స్టేషన్ నిర్మించాలని మూడు నెలల నుంచి ప్రయత్నిస్తున్నా స్థలం దొరకని పరిస్థితి ఉందన్నారు. అందుకునే ఈ ఆక్రమణలు తొలగించి ఆ ప్రదేశంలో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మించి మండల వ్యాప్తంగా ప్రజలకు, రైతులకు మెరుగైన విద్యుత్తును అందిస్తామన్నారు. ఆక్రమణలకు తాను మొదటి నుంచి వ్యతిరేకిన్నారు.

గతంలో ధవళేశ్వరం రోడ్డు ఆక్రమణలు తొలగించి విస్తరించిన తీరును వివరించారు. కొంత మంది కోసం ఆలోచించి ఈ ఆక్రమణలకు అవకాశం ఇస్తే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. అందు వల్ల ఈ ఆక్రమణ విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని, అధికారులు మళ్లీ పూర్తి స్థాయి సర్వే చేసి ఈ ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే బుర్రిలంక ఆంజనేయ స్వామి విగ్రహం జాతీయ రహదారి నుంచి చిరంజీవి ఆఫీస్ మీదుగా బ్రహ్మాండమైన సిమెంట్ రోడ్డు నిర్మించమన్నారు. అయితే ఆ రోడ్డు కొనసాగింపుగా కడియం వరకూ రోడ్డు నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు, రైతులు కోరడంతో అక్కడి కెళ్ళి పరిశీలించారు. త్వరలోనే ఈ రోడ్డు మంజూరు చేయించి పక్కా రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్య ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు గట్టి నరసయ్య, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, పాఠంశెట్టి రాంజీ, అల్లంపల్లి ప్రసాద్, వారా రాము, నూనె వెంకటేశ్వరరావు, కోమలి రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రత్తిపాడులో కాంగ్రెస్ కు వైభవం తెద్దాం

- ప్రత్తిపాడు కాంగ్రెస్ ఇంచార్జ్ ఉమ్మడి వెంకటేశ్వరరావు

**రౌతులపూడి (మనసులో మాట), మే 31:**

మండలంలోని రౌతులపూడి గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రతిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి వెంకటేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని ప్రతి కార్యకర్త ఆ దిశగా పని చేయాలని త్వరలోనే మండల మరి జిల్లా కమిటీలను వేస్తామని నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని ఉమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల కాంగ్రెస్ నాయకులు ఉటా శ్రీను, సుర్ల బుజ్జి, దొంతంశెట్టి చంద్రశేఖర్, దొడ్డిపట్ల సుబ్బరాజు, గోని వెంకటేశ్వర్లు, రాంకుర్తి సూర్యనారాయణ పాల్గొన్నారు.


## కార్పొరేషన్ స్కూల్ కి.. కార్పొరేట్ స్థాయి!

- హెచ్ఎం రొబ్బి సన్యాసిరావు పదవీ విరమణ సభలో వక్తలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

కార్పొరేషన్ స్కూల్ ని కార్పొరేట్ పాఠశాల స్థాయికి తెచ్చిన ఘనత ప్రధానోపాధ్యాయుడు సన్యాసిరావుదేనని మాజీ కార్పొరేటర్, జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గాంధీపురం 2 సుంకర భాస్కరరావు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల హెచ్ఎం రొబ్బి సన్యాసిరావు ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా సుంకర భాస్కర రావు మున్సిపల్ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో, క్రమశిక్షణ, విలువలు, పోటీ తత్వంతో నిర్వహించడం, మొన్నటి పది ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు జిల్లాలో ద్వితీయ స్థానం సంపాదించారన్నారు. నగరంలో ఈ పాఠశాలను అగ్రగామిగా నిలిపి, ఎక్కువ అడ్మిషన్లు ఇచ్చిన ఘనత వారిదే అన్నారు. హెచ్ఎం సన్యాసిరావుని ముఖ్య అతిథి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణ, సమయపాలన, కృషి, పట్టుదలతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా పవిత్రమైన విద్య వృత్తికి సేవలు అందించటం భగవంతుడు ఇచ్చిన వరమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు బీవీ ఆనంద్, టీ చక్రధర్, విశ్రాంత హెచ్ఎం రామ లింగారెడ్డి, ఇన్చార్జ్ హెచ్ఎం కే లూక్ రాజు, విద్యా కమిటీ చైర్పర్సన్ లక్ష్మీ నరసమాంబ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి సుభాష్

- మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం: మంత్రి సుభాష్

**అమలాపురం (మనసులోమాట) మే 31:**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు బాధితులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. బాధితులకు ధైర్యం చెబుతూ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం తోటలపాలెం గ్రామానికి చెందిన దొంగ సత్యనారాయణ (వీరబాబు), గంట్రోతి మాచర గణేష్‌లు మూడు రోజుల క్రితం నందిగామ బైపాస్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వారు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. బాధితులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. మంత్రి రాకతో బాధిత కుటుంబ సభ్యులు తమకు ధైర్యం నింపినందుకుగాను మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్ల ఎంపిక

- పల్నాడు పోటీల్లో పాల్గొననున్న 24 మంది క్రీడాకారులు
- అసోసియేషన్ ప్రతినిధుల వెల్లడి

**పిఠాపురం,(మనసులో మాట) మే 31:**

పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జూనియర్స్ బాలబాలికల రగ్బీ జట్ల ఎంపికలు ఆదివారం పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ సెలక్షన్స్ జరిగాయి. జిల్లాలోని నలుమూలల నుండి సుమారు 49 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

**నందిగామ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు**

ఈ ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికల విభాగంలో 12 మంది క్రీడాకారిణులు , బాలురు విభాగంలో 12 మంది క్రీడాకారులు కలిపి మొత్తం 24 మందిని జిల్లా జట్లకు ఎంపిక చేసినట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ చైర్మన్ వియ్యపు రమణ రాజు, సెక్రటరీ పి. కృష్ణ, కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు జూన్ 6, 7 తేదీలలో పల్నాడు జిల్లా నందిగామలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ రగ్బీ బాలబాలికల పోటీలలో ఉమ్మడి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఈ ఎంపికల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పవన్, బి. వంశీ, జి. శివప్రసాద్, సురేష్ వ్యవహరించారు.



మనసులో మాట

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- పల్ల వెంకన్న ట్రస్టుచే చిత్రలేఖనం పోటీలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

పర్యావరణ పరి రక్షణ అందరి బాధ్యత అని పల్ల వెంకన్న ట్రస్టు అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం అన్నారు. జూన్ 5న తన తండ్రి పల్ల వెంకన్న 90వ జయంతి, పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పర్యావరణం పట్ల ఆసక్తి, బాధ్యతను పెంచాలి అన్న ఉద్దేశ్యంతో స్థానిక ఎస్కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాస రచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే "భావితరం పౌరులమైన మేము పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత మాదేనని' ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా పల్ల వెంకన్న చిత్రపటానికి పల్ల సుబ్రహ్మణ్యం, వెంకటేష్, వ్యాఖ్యాత గొల్లపల్లి సత్యనారాయణ, న్యాయ నిర్ణేతలు పుష్పమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. పల్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి వెంకన్న జీవితం ఎందరికో స్ఫూర్తి అని, ఎకరం భూమితో నర్సరీని ప్రారంభించి, వంద ఎకరాల నర్సరీగా వృద్ధి చేయడం వెనుక వారి కృషి అనన్య సామాన్యం



అన్నారు. వైకల్యాన్ని జయించిన మహనీయుడన్నారు. నేటి తరం విద్యార్థులు చిన్నపాటి కష్టానికే కృంగిపోవడం, మార్కులు తగ్గితే జీవితం ముగిసిపోయిందని బాధపడటం తగదన్నారు. నిర్వాహకులు పల్ల వెంకటేష్ మాట్లాడుతూ నేడు నిర్వహించిన పోటీలు మూడు విభాగాల్లోనూ 65 మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం, పల్ల వెంకన్న జయంతి సందర్భంగా కడియపులంకలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో విజేతలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు 4 వేలు, 2,500, 2వేలు, చిత్రలేఖనం విభాగంలో 2500, 1500, 1000 రూపాయలు నగదు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు, అందజేసి సత్కరిస్తామన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు, పెన్నులు అందజేశారు. అనంతరం భోజన ఏర్పాట్లు కల్పించారు. విజేతల వివరాలను జూన్ రెండవ తేదీన ప్రకటించి, జూన్ 5న డీఈఓ చేతుల మీదుగా అందజేస్తారని వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం, కడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ సత్యనారాయణ, న్యాయ నిర్ణేతలుగా ఎన్ వల్లి శ్రీదేవి, ఏసుబాబు, ఆదిబాబు, శ్రీనివాస్, జే సత్యనారాయణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బోటు క్లబ్ ఉద్యానవనంలో సందడిగా హ్యాపీ సండే

**కాకినాడ (మనసులో మాట) మే 31**

పట్టణాలలో ఆనందం, ఐక్యత ఆరోగ్యవంతమైన జీవన శైలిని ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హ్యాపీ సండే కార్యక్రమం బోటు క్లబ్ ఉద్యానవనం లో సందడిగా జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల మధ్య సామాజిక బంధాలను బలోపేతం చేయడం, వారిలో ఉత్సాహాన్ని నింపడమే ఈ హ్యాపీ సండే ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అడబాల కోరారు. ప్రముఖ జానపద గాయకులు కేతినీడి సత్య జానపద గేయాలు ఆలపించగా, వేదుల శ్రీకృష్ణ ఫణీంద్ర హాస్య పదం, పాటలతో అలరించారు. అనంతరం సినీ సంగీత విభావరి జరిగింది. గాయకులు జి. శివకుమార్ ప్రభృతులు పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ ,ప్రసాద్ నాయుడు, సూర్యనారాయణ, చింతపల్లి సుబ్బారావు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నేడు గొల్లప్రోలు, పిఠాపురంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**పిఠాపురం, (మనసులో మాట) మే 31:**



గొల్లప్రోలు, పిఠాపురం మున్సిపాలిటీలలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శివరామ్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కార్యాలయాలకు రాలేని వారు ఆన్‌లైన్ ద్వారా కూడా తమ అర్జీలను సమర్పించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

## సకాలంలో నాట్లు వేసుకోవాలి

**కొత్తపేట (మనసులో మాట )మే 31**

ముందస్తుగా సాగునీరు విడుదల చేసినందున రైతులంతా సకాలంలో వరి నాట్లు వేసుకోవాలని డీసీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పేర్కొన్నారు ఆయన ఆదివారం బొబ్బర్లంక వద్ద ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఇరిగేషన్ తో కలిసి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి సాగునీరు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఆయిపొట్టుగా ఉన్న లోల్ల లాకుల పునర్నిర్మాణ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం 74 కోట్లు విడుదల చేసింది అని టెండర్ ప్రక్రియలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శ్రీనివాస్ సి ఈ చిన్న బాబు ఈ వెంకటేశ్వరరావు డి ఈ రవీంద్రబాబు జేఈలు సాయి మాధవ ప్రసన్న ప్రశాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు..



## పిఠాపురంలో షెడ్యూల్డ్ కులాల ఆత్మీయ సమ్మేళనం

**పిఠాపురం, (మనసులో మాట మే) 31:**

పిఠాపురంలోని సూర్యరాయ గ్రంథాలయంలో రాజ్యాంగ జాంబవ సేన, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల ఆత్మీయ సమ్మేళనం, రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తాతిపూడి దివాకర్, ప్రసన్న కుమార్ పెద్దిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కుంతి మాధవ స్వామి కోనేరు మీదుగా స్థానిక శివాలయం వరకు సాగింది. అక్కడ పూజారులు, డప్పు కళాకారులను ఘనంగా సన్మానించి ప్రసాద వితరణ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ, రాష్ట్రపతి ఉత్తర్వులు 1950 ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు, అట్రాసిటీ చట్టం రక్షణలు కేవలం హిందూ, సిక్కు, బౌద్ధ మతాల ఎస్సీలకే వర్తించాలని, ఇతర మతాలు స్వీకరించిన వారికి ఎస్సీ హోదా కల్పించరాదని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని, ఇందుకోసం త్వరలోనే హిందూ షెడ్యూల్డ్ కులాల జేఏసీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రతినిధులు వంశీ తిలక్, వెంకట నర్సయ్యతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని 28 జిల్లాల ప్రతినిధులు, ధక్కల పోరాట సమితి అధ్యక్షుడు మోర్త అప్పారావు బాబు, విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దువ్వ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకింగ్ లక్ష్యంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి



- అధికారులకు కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ ఆదేశాలు

**కాకినాడ (మనసులో మాట) మే 31**

స్వచ్ఛ సర్వేక్షణ్ 2026లో కాకినాడ నగరానికి ఉత్తమ ర్యాంకింగ్ సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ వీ వీ సత్యనారాయణ అన్నారు. కాకినాడ నగరంలో అమలు చేస్తున్న స్వచ్ఛ కార్యక్రమాల పై ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరించాలని శానిటేషన్ సెక్రటరీలు, వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలకు ఆయన ఆదేశించారు.కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ లో నగరానికి మంచి గుర్తింపు, మెరుగైన ర్యాంకింగ్ రావాలంటే ప్రజలు అందిస్తున్న ఫీడ్‌బ్యాక్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, తడిపొడి వ్యర్థాల వేరు చేయడం, పరిశుభ్రత చర్యలు, ప్రజలకు అందుతున్న పారిశుధ్య సేవలపై పౌరుల అభిప్రాయాలను నేరుగా సేకరించాలని సూచించారు. ప్రతి వార్డు పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రాధాన్యతను వివరించడంతో పాటు, నగర పరిశుభ్రత కార్యక్రమాలపై వారి స్పందనను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, పౌరులు కూడా స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కమిషనర్ కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నిర్వహించే పౌరుల ఫీడ్‌బ్యాక్ సర్వేలో ఎక్కువ మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, నగరంలోని ప్రతి కుటుంబానికి ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పారిశుధ్య సేవలను మరింత మెరుగుపరిచే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిసిపి కృష్ణారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, తిప్పి ఆర్ వో శైలజ , ఏ సి పి శ్రీనివాస రావు,శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయ సిబ్బంది, మెప్మా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# ఏలూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 5 కోట్ల 74 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశాం

- ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు - మే, 31(మనసులో మాట)**



అత్యవసర వైద్య సహాయం అవసరమైన వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో దోహదమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 5కోట్ల, 74లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసిలను బాధితులకు అందించి, వారిని ఆదుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న వారికి ఆర్టీసి విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్వోసి కాపీలను పంపిణీ చేశారు. 34 మంది బాధితులకు మంజూరైన 12లక్షల, 24వేల,



103 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, అలాగే 24లక్షల, 23వేల, 26 రూపాయల విలువైన 11ఎల్వోసి కాపీలను అత్యవసర వైద్య సహాయం కావాల్సిన వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళ కాలంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 659 మంది బాధితులకు 5కోట్ల, 74లక్షల, 46వేల, 828 రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు.

ప్రజారోగ్యం పరిరక్షణకు కూటమి ప్రభుత్వం చూపే నిబద్దతకు ఇదే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. దాంతోపాటూ తాను నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోన్న విషయాన్ని గుర్తు చేసిన ఆయన,,, వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలతో పాటూ, పలు సేవా కార్యక్రమాలను కూడా విస్తృతం చేసినట్లు వెల్లడించారు. సామాజిక మాద్యమాలలో కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని హితవు పలికిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, ప్రభుత్వం చేస్తోన్న మంచిని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.ఆర్టీసి జోన్ చైర్మన్



రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చొరవతోనే నియోజకవర్గా



నికి అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధులు వచ్చాయని, తద్వారా బాధితులకు ఎంతో బాసట లభించిందని సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుని భార్యను కిరాతకంగా హత్య చేసిన సురేంద్ర బగర్

**అనపర్తి (మనసులో మాట), మే 31:**



అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కాపవరంలో, ఆదివారం తెల్లవారుజామున ఒక దారుణమైన ఘటన వెలుగుచూసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను ఓ భర్త అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. ఒడిశాకు చెందిన సురేంద్ర బగర్, ఉషా ఎక్కా గతంలో భీమవరంలో పనిచేస్తూ ప్రేమించుకుని, గతేడాది డిసెంబర్‌లో పెళ్లి చేసుకున్నారు. బతుకుదెరువు కోసం ఆరు నెలల క్రితం కాపవరంలోని



తేతలి పౌల్ట్రీ కాంప్లెక్స్‌కు వచ్చి అక్కడే గదుల్లో నివాసం సురేంద్ర నివాసం ఉంటున్నాడు. ఉష ఎక్క హైదరాబాద్ లో పనిచేస్తుంది. ఇటీవల పని మానేసి వెళ్లిన సురేంద్ర, రెండు రోజుల క్రితమే భార్య, తమ్ముడితో కలిసి తిరిగి పౌల్ట్రీకి వచ్చాడు. అయితే, భార్య ఇంట్లో ఇష్టం లేకుండా పెళ్లి చేసుకోవడంతో వారి కుటుంబ సభ్యులు తనను చంపేస్తారనే భయంతో శనివారం రాత్రి నుంచి సురేంద్ర పిచ్చిపిచ్చిగా ప్రవర్తించసాగాడని, ఆదివారం తెల్లవారు జామున పనికి కూడా వెళ్ళలేదు. తోటి కార్మికులు ఆదివారం ఉదయం పని ముగించుకొని వచ్చేసరికి సురేంద్ర ఒంటిపై రక్తపు మరకలను చూసిన వారు యాజమాన్యానికి, పోలీసులకు సమాచారం అందించారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉషను చూసి 108 కు సమాచారం అందించగా, ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. నిందితుడు, బాధితురాలు ఒడిశాకు చెందిన వారు కావడంతో పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అనపర్తి సీఐ సుమంత్ తెలిపారు.

# నేటి నుంచి సెమీ-మెకనైజ్డ్ రీచ్‌లు .. పట్టా భూముల్లో ఇసుక తీత నిలిపివేత

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

మాన్సూన్ స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక సరఫరా కొనసాగింపు, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 1నుండి అక్టోబరు 15వ తేదీ వరకు వర్షాకాలం (మాన్సూన్ సీజన్)గా పరిగణించబడుతున్నందున, ఈ కాలంలో నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల కార్యకలాపాలు నిలిపివేయబడతాయని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని సెమీమెకనైజ్డ్ రీచ్‌లు పట్టా భూముల్లో జరుగుతున్న ఇసుక తీత కార్యకలాపాలు నేటి (జూన్ 1) నుండి నిలిపివేయబడనున్నాయని తెలిపారు. అయితే వర్షా కాలంలో ప్రజలకు ఇసుక కొరత తలెత్తకుండా జిల్లాలోని కొవ్వూరు, నిడదవోలు, పెరవలి, సీతానగరం, రాజమహేంద్రవరం, తాళ్ళపూడి మండలాల పరిధిలో మొత్తం 43 మాన్సూన్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మే 31 నాటికి సుమారు 14.57 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ చేసినట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయం మేరకు మాన్సూన్ స్టాక్ పాయింట్లలో ఇసుక ధరలను నిర్ణయించినట్లు తెలిపారు. సెమీమెకనైజ్డ్ రీచ్‌ల నుంచి సేకరించిన ఇసుకకు టన్నుకు రూ. 160లు, పట్టా భూముల నుంచి సేకరించిన ఇసుకకు టన్నుకు రూ.214లు, డీసిల్టేషన్ ఇసుకకు టన్నుకు రూ.297ల ధర నిర్ణయించినట్లు తెలిపారు. జల వనరుల శాఖ గోదావరి నదికి రెండవ వరద హెచ్చరిక జారీ చేసే వరకు ప్రస్తుతం కొనసాగుతున్న డీసిల్టేషన్ రీచ్‌లలో ఇసుక కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ బృందాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయన్నారు. ఎవరైనా నిర్ణయించిన ధరల కంటే అధికంగా ఇసుక విక్రయించినట్లు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుకకు సంబంధించిన ఫిర్యాదుల కోసం జిల్లా గనులు, భూగర్భ శాఖ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 18004256023 ను సంప్రదించాలని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి సూచించారు.

# సహకార బ్యాంకుల పనితీరు భేష్

**పిఠాపురం,(మనసులో మాట) మే 31:**

బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న తర్వాత వాటిని తిరిగి చెల్లించే విధానంలో ఆలస్యమైతే జరిగే నష్టాలను, మొండి బకాయిలను నివారించడంలో సహకార బ్యాంకుల పనితీరు అత్యంత మెరుగ్గా ఉందని ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. రామకృష్ణ స్పష్టం చేశారు. పిఠాపురం గుర్లవీధిలోని ఎస్‌కన్వెన్షన్ హాలులో ఆదివారం బ్రాంచ్ మేనేజర్ గంధం రవి కుమార్ ఆధ్వర్యంలో బ్యాంకు వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి బ్యాంకు డైరెక్టర్లు చెలికాని కృష్ణమోహన్‌రావు, చిన్న కోటేశ్వరరావు, జోనల్ మేనేజర్ ఎం. సత్యనారాయణ హాజరయ్యారు. మెడికల్ క్లెయిమ్‌ల పరిష్కారంలో, ఖాతాదారులకు రుణాలు మంజూరు చేయడంలో పిఠాపురం బ్రాంచ్ పనితీరు చాలా బాగుందని, ప్రస్తుతం బ్యాంకులో అన్ని రకాల ఆధునిక డిజిటల్ సేవలను అందుబాటులో ఉంచినట్లు అధికారులు వివరించారు.బ్యాంకు అభివృద్ధికి సహకరిస్తూ, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే నిబద్ధత గల సభ్యులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఎస్ రెడ్డి వివాహ వార్షికోత్సవం



**అనపర్తి (మనసులో మాట), మే 31:**

మూడు దశాబ్దాలు పైగా వైద్య సేవలు అందించి మరోపక్క ప్రజా ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి ఆదర్శ దంపతులు అందించిన సేవలు అభినందనీయమని, వైకాపా సీనియర్ నాయకులు అద్దంకి ముక్తేశ్వర రావు ప్రశంసించారు. వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుక, రాజుపాలెం లంకలో ఘనంగా నిర్వహించారు, వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన వివాహ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు, నియోజవర్గంలో స్థానిక గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ వద్ద డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు, సాలువగప్పి పుష్ప మాలను వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకులు గుత్తుల వెంకటరమణ, కోసూరు శ్రీనివాస్, జిల్లా వైకాపా యువజన విభాగం ఉపాధ్యక్షులు సుందరపల్లి సుధాకర్, వీరభద్రరావు, దాకే అజయ్, బిక్కవోలు పార్టీ కన్వీనర్ పి ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ పూర్వపు చైర్మన్ జె వి వి సుబ్బారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) సత్తి సూరారెడ్డి బ్రదర్స్, ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కోణాల సత్యనారాయణ రెడ్డి, మేడపాటి రామకృష్ణారెడ్డి, కోణాల సాయి రామారెడ్డి, కొత్తూరు సత్తి గంగిరెడ్డి, నల్లమిల్లి మురళి, నల్లా రమణ, చంద్ర, పూర్వపు జడ్పిటిసి రాంబాబు, సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ వెంకటేశ్వరరావు, వల్లభ శెట్టి సతీష్, వైకాపా నాయకులు, డాక్టర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

మనసులో మాట



## వివాదాస్పద వ్యక్తులను ప్రోత్సహించడం సరికాదు

**నూజివీడు (మనసులో మాట) మే 31:**

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి, వివాదాలకు కారణమవుతున్న వారిని ప్రోత్సహించడం సరికాదని నూజివీడు మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో పాత్రికేయుల సమావేశం ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామ వైసిపి అధ్యక్షుడు నక్కనబోయిన సాంబశివరావు.. ఆగిరిపల్లిలో అక్రమ మైనింగ్ జరుగుతుందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టడం జరిగిందని కాపా శ్రీనివాసరావు అన్నారు. పార్టీపరంగా, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విధంగా, ఇలాంటి విద్వేషాలను ప్రోత్సహిస్తున్న వారిపై చట్టపరంగా కేసులు పెట్టి శిక్షించాలన్నారు. తప్పు ఏ రాజకీయ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోవాల్సిందే అన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినందుకే సాంబశివరావు పై దాడి జరిగిందని, ఇలాంటి సాంప్రదాయాన్ని ఎవరు ప్రోత్సహించకూడదని కాపా శ్రీనివాసరావు అన్నారు. వివాదాన్ని ఆపాల్సిన వైసిపి నేతలు మీడియా సమావేశం పెట్టి రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. దాడికి గురైన సాంబశివరావును తమ పార్టీ నాయకులు పరామర్శించడం మరింత వివాదానికి తెర తీసినట్లు అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఉన్నది లేనట్లుగా, లేని ఉన్నట్లుగా ప్రచారం చేయడం సరికాదన్నారు. నూజివీడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రచారం చేసుకోకుండా ఇలాంటి చౌకబారు వివాదాలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొండలను దోచుకున్నవారు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. రాజకీయ దుమారాన్ని లేపి, కక్షలు కార్పణ్యాలకు దారి తీసే విధంగా పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ధనమ్మ దేవతను ఎమ్మెల్సీ తోట

**మండపేట(మనసులో మాట) మే 31**


కపిలేశ్వరపురం మండలంలో ఉన్న ధనమ్మ మర్రిలోని ధనమ్మ తల్లిని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఆయన తనయుడు యువనేత పృథ్వీరాజ్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు పేరాబత్తుల రామకృష్ణ అమ్మవారికి మొక్కుకున్నారు. రామకృష్ణ ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ తోట ధనమ్మ మర్రి వెళ్ళి అమ్మవారిని దర్శించుకుని తల్లి ఆశీస్సులు నియోజక ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



# తణుకులో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తణుకు, (మనసులో మాట) మే, 31:**

పేదల పాలిట సంజీవని 'సీఎం రిలీఫ్ ఫండ్'' అని స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడిని నిజం చేస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరిమిల్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 66,33,653 ల విలువైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదల పాలిట సంజీవని 'సీఎం రిలీఫ్ ఫండ్' అంటూ తీవ్రమైన జబ్బులతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేక, అప్పులపాలవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిధి ఒక సంజీవనిలా మారుతోందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఈ సాయం



వల్ల ఎంతోమంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందుతోందని, ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. కన్నీళ్లు తుడిచిన ఆర్థిక సాయం.. లబ్ధిదారుల హర్షం అంటూ పెద్ద ఎత్తున వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ చెక్కులు అందడంపై లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ కష్టకాలంలో సకాలంలో స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

- **వర్షాలు పడకముందే నగరంలో మేజర్ డ్రెయిన్స్ పూడికలు తీయించాలి**
- **సిపిఎం నగర కమిటీ విజ్ఞప్తి**

**కాకినాడ (మనసులో మాట) మే 31**





జూన్ 1 వ తేదిన జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలపై ప్రకటన చేయాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆదివారం ఉదయం స్థానిక సుందరయ్య భవన్ లో కె. సత్తిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ కాకినాడ నగర పాలక సంస్థ పాలకవర్గం గడువు ముగిసి సుమారు 4 ఏళ్ళు కావస్తుందన్నారు. దీని వల్ల కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచి పోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా సక్రమంగా రావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు క్రమం తప్పకుండా 5 ఏళ్ళకు ఒకసారి ఎన్నికలు జరుగుతున్నప్పుడు స్థానిక ప్రభుత్వాలైన మున్సిపల్, కార్పొరేషన్ లకు ఎందుకు సకాలంలో ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. కాకినాడ నగర పాలక సంస్థలో శానిటేషన్ వాహనాలు పాడయిపోవడం వల్ల చెత్త తరలింపు సకాలంలో జరగడం లేదన్నారు. నూతన వాహనాలు కొనుగోలు చేసే ఆర్థిక పరిస్థితి లేదని నగర పాలక సంస్థ అధికారులు చెబుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో నగర పాలక సంస్థకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, అందుకు తగిన విధంగా ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా కొద్దిరోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ముందుగానే నగరంలో మేజర్ డ్రైన్స్ పూడికలు తీయించి నగరం ముంపు బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులకు సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో దుంపల

## వైసీపీ సలహాదారు సజ్జలను కలిసిన మున్సిపల్ మాజీ చైర్మన్ పర్సన్

**మండపేట (మనసులో మాట) మే 31**

వైసిపి తాడేపల్లి కేంద్ర కార్యాలయం లో ఆదివారం జరిగిన రాష్ట్ర మహిళా విభాగ సమావేశం లో మండపేట మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పాల్గొన్నారు. తాడేపల్లిలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం సమావేశానికి హాజరయ్యారు. మండపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గ రాణి సమావేశంలో పలు అంశాలుపై మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ సలహాదారుడు ముఖ్య నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ని, రాష్ట్ర మహిళా విభాగ చైర్మన్ శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి లతో భేటీ అయ్యారు. సజ్జల కు దుస్సలువా తో సత్కరించారు. అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ ప్రముఖ మహిళా నాయకురాలును కలిసిన వారిలో ఉన్నారు.





## పంచాయతీ ఏర్పాటు చేసిన గడ్డర్లు ధ్వంసం...

- **మట్టి మాఫియా ఆగడం**
- **పోలీసులు కు ఫిర్యాదు చేయని పంచాయతీ అధికారులు**
- **చర్యలు తీసుకోవాలని డిమాండు**

**మండపేట ( మనసులో మాట )మే 31**

భారీ వాహనాలు ఆ రహదారి వెంబడి తిరక్కుండా పంచాయతీ అధికార్లు ఆ రోడ్ పై గడ్డర్లు ఏర్పాటు చేశారు. కాగా వాటిని రాత్రి కి రాత్రే కొందరు తొలగించారని మండపేట మండలం వైసిపి అధ్యక్షుడు అడబాల బాబ్జి ఆరోపించారు. మండపేట మండలం ద్వారపూడి వస్త్ర మార్కెట్ అసోసియేషన్ భవనం పక్కన ఉండే రోడ్ లో డామ్ సెంటర్ లో గతంలో పంచాయితీ గడ్డర్లు ఏర్పాటు చేసిందన్నారు. మట్టి, క్వారీ, భారీ వాహనాలు రాకుండా ఈ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో అక్రమ మట్టి మాఫియా వీటిని తొలగించారని ఆరోపించారు. దీనిపై తను స్థానిక పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షం లో పంచాయతీ వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

KANCHARLA మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

# గోకవరంలో "ఎస్ ఆకారం బ్రిడ్జి నిర్మాణం ఆపండి

- వాహనదారుల ప్రాణాలను కాపాడండి
- లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్. జాషువా
- న్యాయపోరాటానికైనా సిద్ధం లూథరన్ సంఘ సభ్యులు

**గోకవరం (మనసులో మాట), మే 31 :**




ఏజెన్సీ ముఖద్వారం మండల కేంద్రం గోకవరంలో బ్రిటిష్ కాలం నాటి ఎస్ ఆకారం వంతెన శిధిల వ్యవస్థకు చేరుకోవడంతో కొత్తగా నిర్మిస్తున్నటువంటి బ్రిడ్జి తిన్నగా కాకుండా వంకరగా ఎస్ కారంలో నిర్మించడం వల్ల ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని లూథరన్ చర్చి పాస్టర రెవరెండ్. జాషువా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడంతో పాటు ఎన్నో సంవత్సరాల నుండి లూథరన్ చర్చిల్లో ప్రార్థనలు జరుగుతున్నాయని ఇప్పుడు ఆ చర్చి ప్రదేశం కూడా వంకర బ్రిడ్జి నిర్మాణంతో కోల్పోవాల్సి వస్తుందని తక్షణం అధికారులు స్పందించి బ్రిడ్జిని వంకర లేకుండా తిన్నగా నిర్మించాలని లేనిపక్షంలో న్యాయ పోరాటానికైనా సిద్ధం లూథరన్ సంఘ సభ్యులు అన్నారు. ఆదివారం చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లూథరన్ చర్చి పాస్టర రెవరెండ్. జాషువా మాట్లాడుతూ లూథరన్ చర్చి ఎదురుగా కడుతున్న బ్రిడ్జి హైవేపై తిన్నగా కాకుండా వంకరగా త్రిప్పి కట్టడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలకు ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. బ్రిడ్జి ఎస్ ఆకారంలో కట్టడం వలన చర్చి స్థలం కోల్పోతున్నామన్నారు. ఇదే విషయంపై లూథరన్ సంఘ సభ్యులంతా ఫ్లకార్డులతో శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసిన వారి స్థలాలు కాపాడడానికి 100 సంవత్సరాలుగా ప్రార్థనలు జరుపుకుంటున్న చర్చి స్థలాలను కూల్చడం సరికాదని చర్చి పాస్టర రెవరెండ్. వి.జాషువా హితవు పలికారు. ప్రజలకు ప్రాణ నష్టం కలుగకుండా ఉండడానికి, చర్చి స్థలం పోకుండా ఉండడానికి బ్రిడ్జి ప్లాన్ మార్పు చేసి తిన్నగా వంతెన వెయ్యాలని చర్చి సభ్యులు డిమాండ్ చేశారు.

**వంకర బ్రిడ్జి వద్దు తిన్నగా బ్రిడ్జి ముద్దు**

ఎస్ ఆకారంలో జరగబోయే ఈ బ్రిడ్జి నిర్మాణ వల్ల రాబోయే రోజుల్లో రోడ్డు ప్రమాదాలు భారీగా జరుగుతాయని మరోవైపు చర్చి స్థలాన్ని కోల్పోవాల్సి వస్తుందని అధికారులు వంకర బ్రిడ్జి నిర్మాణ పనులు కాకుండా తిన్నగా బ్రిడ్జి నిర్మించాలని అలా చేయడం వల్ల ఇటు ప్రజలు ప్రాణాలకు అటు చర్చి స్థలానికి ఎటువంటి ఆటంకం ఉండదని లూథరన్ చర్చి పాస్టర రెవరెండ్. జాషువా ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శాంతియుత ఆందోళన చేపట్టారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణ ప్లాన్ ను బహిరంగ ప్రదర్శించాలని, క్రైస్తవ ఐక్యత వర్ధిల్లాలని ఫ్లకార్లతో నినాదాలు చేశారు.



# సూరంపూడి - వేండ్రవారిపాలెం రహదారి పనుల పరిశీలన

**తణుకు (మనసులో మాట), మే,31:**



తణుకు నియోజకవర్గంలోని ఇరగవరం మండలం సూరంపూడి నుండి వేండ్రవారిపాలెం వరకు రూ. 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న తారు రోడ్డు పనులు త్వరిత గతిన పూర్తికానున్నాయి. తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాలతో ఈ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ కాలువగట్టు రోడ్డు నిర్మాణ పనులను పశ్చిమ గోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ చుక్కా సాయిబాబు శనివారం స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చుక్కా సాయిబాబు మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చాలా కాలంగా ఈ కాలువగట్టు రోడ్డు అధ్వాన్నంగా తయారైందని, ప్రయాణికులు, స్థానిక ప్రజలు నరకం చూశారని మండిపడ్డారు. ఈ రోడ్డును పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, ఎమ్మెల్యేగా అరిమిల్లి రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ దశాబ్దాల కాలపు సమస్యకు మోక్షం లభించిందని కొనియాడారు. రూ. 60 లక్షల భారీ నిధులతో సుమారు 2 కిలోమీటర్ల మేర అధునాతన తారు రోడ్డు పనులను ఎమ్మెల్యే యుద్ధప్రాతిపదికన మంజూరు చేయించారని తెలిపారు. "అభివృద్ధి అంటే రాధాకృష్ణ.. రాధాకృష్ణ అంటేనే అభివృద్ధి" అని ఈ పనుల ద్వారా మరోసారి స్పష్టమైందని సాయిబాబు పేర్కొన్నారు. రాధాకృష్ణ హయాంలో నియోజకవర్గం అంతటా అభివృద్ధి పనులు వేగంగా విస్తరిస్తున్నాయని, ఈ రోడ్డు నిర్మాణంతో సూరంపూడి, వేండ్రవారిపాలెం గ్రామస్తుల రవాణా కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయని స్థానిక ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏపీ ఫొటోగ్రాఫర్స్ - వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షునిగా చక్కా

**మండపేట (మనసులో మాట) మే 31**



ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా మండపేట కు చెందిన చక్కా రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. ఏలూరు, డి సి ఎం ఎస్ గ్రాండ్ కన్వెన్షన్ హాలు లో జరిగిన ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్ర, జిల్లా, స్థానిక అసోసియేషన్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లకు, వారి కుటుంబ సభ్యులకు సహాయపడే కుటుంబ భరోసా వెబ్ సైటును ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనమంతా కెమెరా సృష్టికర్త డాగురే వారసులమని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా మనం తీసే ప్రతి ఫోటోలో బ్రతికే ఉన్నారన్నారు. గ్రూపు రాజకీయాలు చేస్తే సంఘం బలహీనపడుతుందని, సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రెసిడెంట్ పోసిన వీరేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వచ్చే రెండేళ్లలో యూనియన్ బలోపేతం చేసి ప్రతి సభ్యునికి అండగా ఉంటానన్నారు. చైర్మన్ ఎన్ వి ఎస్ ప్రసాద్, వైస్ చైర్మన్ లు గా చక్కా రాంబాబు, కారపురెడ్డి చంద్రా రెడ్డి, ప్రెసిడెంట్ పోసిన వీరేంద్ర (బుజ్జి), సెక్రెటరీ మద్దాల శేఖర్, ట్రెజర్ నాయుడు సౌందర్య రాజన్ లతోపాటు ఆంధ్రప్రదేశ్లోని 26 జిల్లాల నుంచి పలువురు ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మండపేట శ్రీ రామ్ ఫోటో స్టూడియో అధినేత చక్కా రాంబాబు కుటుంబం మూడు తరాలుగా ఫోటో గ్రాఫిలో ఉన్నారు. రాంబాబు ఆర్యవైశ్య సంఘంలో పలు పదవులు నిర్వహించారు. వాసవి క్లబ్,ఇతర స్వచ్ఛంద సంస్థల్లో సభ్యులు గా ఉన్నారు. ముఖ్యం గా లయన్స్ క్లబ్ లో పలు పదవులు అలంకరించారు. ఈయన ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# భీముడు పాకలలో త్రాగునీటి సమస్య పరిష్కారం

- పంచాయతీ ప్రత్యేక అధికారి జె ఇ శివరామ చందు

**రంపచోడవరం (మనసులో మాట )మే 31**

అడ్డతీగల మండలం భీముడు పాకలు గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి జె ఇ శివరామ చందు ఆదేశాల మేరకు నీరు సమస్య పరిష్కరించడం జరిగింది. గత కొన్ని రోజులుగా గ్రామస్తులు త్రాగు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పంచాయితీ అభివృద్ధి కార్యదర్శి హరిబాబు దృష్టికి తీసుకెళ్లగా పాత 3 హెచ్ పి మోటర్ బోర్ వల్ల ట్యాంక్ లోకి నీరు తక్కువగా వచ్చేది. వీధి కుళాయిలకు నీరు సరఫరా నిలిచిపోవడంతో. నూతనంగా 5 హెచ్ పి మోటర్ వేయించడం జరిగింది. అలాగే మద్దిగడ్డ రిజర్వాయర్ కాల్వ పక్కన ఉన్నందున వర్షాకాలం నీరు ఎక్కువగా రావడం వల్ల బోరు మునిగిపోయేది మురికి నీరు వచ్చేది.ఇప్పుడు ఎత్తుగా బోర్ కేసింగ్ పైపు పెంచడం జరిగింది . కూటమి నాయకుల సొరవతో నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని. అధికారులకు, కూటమి నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ శ్రేణులు

**గోకవరం (మనసులో మాట), మే 31 :**

మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ద్వారా ప్రసంగించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ 1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద టీవీలో ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రతి నెల చివరి ఆదివారం సీఎండీ లే అవుట్ లో యధావిధిగా మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ 134 ఎపిసోడ్ ను కంబాల శ్రీనివాసరావు పిలుపు మేరకు మండలంలోని ప్రతి బూత్ లో మాన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.



మనసులోమాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## విశాఖ రైల్వే జోన్..కూటమి ప్రభుత్వ విజయం



**కాకినాడ (మనసులో మాట) మే 31**

విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యం లోని కూటమి ప్రభుత్వం సాధించిన మరో విజయం అని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఆదివారం తెలిపారు. రమణయ్యపేటలో జరిగిన ఒక కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు .రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలుపు కున్నారని అన్నారు. విశాఖ ప్రగతి ప్రస్థానంలో గూగుల్ రావడం సువర్ణ అధ్యాయంగా నిలువనుందన్నారు. ఇప్పుడు నాలుగు దశాబ్దాల కల అయిన రైల్వే జోన్ విశాఖ కేంద్రంగా రావడం వలన రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం కానుందని అన్నారు. 2025 జనవరి 8న రూ. 183.58 కోట్లతో తలపెట్టిన జోనల్ ప్రధాన కార్యాలయానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారని అన్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ రావడం రాష్ట్ర అభివృద్ధిలో ఒక కొత్త అడుగు అని అన్నారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థ వేగవంతం అవుతుందన్నారు. రైల్వే నెట్వర్క్ బలోపేతం కానుందన్నారు. కొత్త సర్వీసులతో పాటు సేవలు మెరుగు పడతాయన్నారు. పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. జోన్ పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా కొత్తగా రైల్వేలను నడుపుకునే అవకాశం వస్తుందన్నారు. విశాఖ ప్రాంతం రైల్వే హబ్ గా ఎదగనుందని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు ప్రసాద్ నాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కోకో సిటీపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

**ఏలూరు మే 31(మనసులో మాట)**

ఏలూరు జిల్లా పరిధిలో కోకో సిటీ ఏర్పాటు చేస్తామని కోకో రైతులకు ఆశలు కల్పించి తూర్పుగోదావరి జిల్లాలో ఏర్పాటు చేస్తామని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించడం వలన ఇక్కడ రైతుల ఆశలపై నీళ్లు చల్లిన పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఆదివారం ఏలూరు అన్నే భవనంలో అయన కోకో రైతుల సమస్యలపై మాట్లాడారు.కోకోసిటీ ఏలూరు జిల్లాకు ఒక వరం అంటూ ప్రచారం చేసి ఇక్కడ ఏర్పాటు చేయకపోవడంపై ఇంతవరకు స్పష్టమైన ప్రకటన చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రెండు చోట్ల భూమి పరిశీలిన పేరుతో ప్రజా ప్రతినిధులు, అధికారులు హడావుడి చేశారని గుర్తు చేశారు.ప్రస్తుత సీజన్లో తగిన ధర రాకపోవడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. కోకో సిటీ వస్తుంది.. ధర పెరుగుతుంది అని ప్రచారం చేసి ఏలూరు జిల్లా పరిధిలో కోకోసిటీ ఏర్పాటు చేయకపోవడంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు.

# టీడీపీలో మహిళలకు రాజకీయ ప్రాతినిధ్య నిర్ణయం పై హర్షం

**కాకినాడ (మనసులో మాట) మే 31:**

మహానాడు వేదికగా మహిళలకు 33 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించడం పై మహిళా నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం లో ఆదివారం థ్యాంక్యూ సీఎం థ్యాంక్యూ లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమాడి సుష్మిత, సీనియర్ టీడీపీ నాయకురాలు ఏటుకూరి నాగమణి, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ నాయకురాలు రాజేశ్వరి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ మహిళలకు సమాన ఆస్తి హక్కులు కల్పించి మహిళా సాధికారతకు పునాది వేసిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నారా లోకేష్ మహిళలకు 33 శాతం రాజకీయ ప్రాతినిధ్యం ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని అభినందించారు. మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా ప్రజాప్రతినిధులు, విధాన నిర్ణేతలు, రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు . ప్రత్యేకత ఏమిటంటే ఈ కార్యక్రమంలో మహిళలే పూర్తిగా నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. మహిళా నాయకులే సమావేశాన్ని నడిపించగా, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు తాను ప్రేక్షకుల్లో ఒకడిగా ఉంటూ మహిళలకే సభా ప్రాతినిధ్యం కల్పించారు. మహిళలే కార్యక్రమాన్ని నడిపించేలా అవకాశం ఇవ్వడం ద్వారా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ, మహిళల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని ఆచరణలో చాటిచెప్పారు.

అనంతరం సానా సతీష్ బాబు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ నిమ్మకాయల చిన్నరాజప్ప ఎమ్మెల్సీ పెరబత్తుల రాజశేఖర్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తదితరులు హాజరై మహిళా నాయకులను అభినందించారు

# ప్రమాదాల నివారణే లక్ష్యం : ఎస్సై పవన్ కుమార్

- **ప్రమాద హెచ్చరిక సూచి డ్రమ్ములు ఏర్పాటు**

**గోకవరం (మనసులో మాట), మే 31 :**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు గోకవరం ఎస్సై వి. ఎన్.వి.పవన్ కుమార్ ఆదివారం తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని వీరలంకపల్లి గ్రామ కూడలిలో ప్రమాద హెచ్చరిక సూచి డ్రమ్ములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు కూడలి దాటేటప్పుడు ఖచ్చితంగా ఈ సూచీల అనుసరించి రోడ్డు దాటాలని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను వ్యక్తిగత క్రమశిక్షణతో పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం అవుతుందని ఆయన అన్నారు






# ఏసీపీ శ్రీనివాసరావు పదవీ విరమణ సత్కారం

**కాకినాడ (మనసులో మాట )మే 31**

కాకినాడ నగరపాలక సంస్థలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన డి. శ్రీనివాసరావుకు నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. కాకినాడ నగరపాలక సంస్థలో అసిస్టెంట్ సిటీ ప్లానర్గా బాధ్యతలు చేపట్టిన డి. శ్రీనివాసరావు అతి తక్కువ కాలం మాత్రమే సేవలందించినప్పటికీ, తన అనుభవం, నిబద్ధతతో విధులను సమర్థవంతంగా నిర్వహించి అధికారుల ప్రశంసలు పొందారు. పట్టణ ప్రణాళిక, నగరాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన చొరవ అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమం లో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ సిటీ ప్లానర్ కృష్ణారావు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో నిజాయితీ, అంకితభావంతో పనిచేసిన డి. శ్రీనివాసరావు పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలందించాలని ఆకాంక్షించారు. కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ నగరాభివృద్ధి కార్యక్రమాల అమలులో శ్రీనివాసరావు అందించిన సేవలను కొనియాడారు. అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ మాట్లాడుతూ ఏసిపి సేవలను ఆయన కొనియాడారు. అనంతరం కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అసిస్టెంట్ సిటీ ప్లానర్ డి.శ్రీనివాసరావును పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పదవి విరమణ పొందుతున్న ఏసిపి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ సహచరులతో కలిసి ఆయన సేవా కాలంలోని అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నార

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# కరప కుర్రాడు అమెరికాలో గోల్డ్ మెడల్...

- **ప్లాస్టిక్ రీసైక్లింగ్ లో**

**కాకినాడ (మనసులో మాట) మే 31**




కాకినాడ జిల్లా కరప గ్రామానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లు అధినేత, కాకినాడ ఏరియా రైస్ మిల్లు సంఘ అధ్యక్షుడు మేధరమటి వెంకన్న చౌదరి (బాబి )కుమారుడు
మేదరమాటి పవన్ విష్ణు కిరణ్ మెటీరియల్స్ సైన్స్ పట్ల తనకున్న అభిరుచిని కొనసాగింసాగిస్తున్నా రు.అమెరికా లో ఇటీవల జరిగిన రైజింగ్ 30

**పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు**

అధునాతన తయారీ, లాజిస్టిక్స్ (ఏ ఎం ఎల్ ) భవిష్యత్తు కోసం చూస్తు న్న వారు ఇంకెక్కడా వెతకనవసరం లేదు. రైజింగ్ 30 పరిశ్రమల యొక్క అత్యంత క్లిష్టమైన సవాళ్లపై అసాధా రణమైన నాయకత్వాన్ని, వినూత్న ఆలోచనలను ప్రయోగించే ఏ ఎం ఎల్ యొక్క వర్ధమాన నాయకులను గౌరవించే సందర్భంగా గోల్డ్ మెడల్ సంపాదించారు.

ప్రతి సంవత్సరం, 30 ఏళ్ల లోపు వయసున్న 30 మందిని సన్మానించి, ప్రపంచం వ్యాపారం చేసే విధానాన్ని మార్చగల సహకారం, శక్తి సృజనా త్మకత ఉన్నవారిపై దృష్టిని ఆకర్షిం చారు . ప్లాస్టిక్ రీసైక్లింగ్‌లో అధునా తన తయారీ రంగంలో తన వృత్తిని కనుగొన్నారు.ఈ సందర్భంగా సుస్థిరత ఆవిష్కరణల పట్ల నిబద్ధత తో, ఆయన రీసైకిల్ చేసిన పదార్థాల పరిష్కారాలను అభివృద్ధి చేయడాని కి మెరుగుపరచడానికి కఠినమైన పరిశోధన సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగిస్తారు. వ్యర్థాలను తగ్గించ డం సర్క్యులర్ తయారీని ముందుకు తీసుకెళ్లడం అనే కంపెనీ లక్ష్యానికి ఆయన పని మద్దతు ఇస్తుంది. పవన్ తన పాత్రకు శాస్త్రీయ క్రమశిక్షణ సహకార స్ఫూర్తి రెండింటినీ తీసుకు వస్తారు, ల్యాబ్‌కు, విస్తృత సంస్థకు ఆయన చేసిన సేవలకు సహోద్యోగు లు నాయకత్వం నుండి గుర్తింపు పొందారు. తయారీ రంగంలోని అత్యంత కీలకమైన సవాళ్లలో ఒకటైన, మరింత సుస్థిరమైన మెటీ రియల్స్ భవిష్యత్తును నిర్మించడంపై కొలవగల ప్రభావాన్ని చూపుతూనే, ఆయన తన నైపుణ్యాన్ని పెంచుకుం టున్నారు. సీన్ ఓ డెల్ జూలై 2023 నుండి ఇండియానాపోలిస్ ఎయి ర్‌పోర్ట్ అథారిటీలో ఎయిర్ సర్వీస్ డెవలప్‌మెంట్ అనలిస్ట్‌గా పనిచేస్తు న్నారు. అంతర్గత బాహ్య వర్గాలకు కీలకమైన డేటాతో మద్దతునిస్తూ, ఏరో లింగస్ ద్వారా ఐర్లాండ్‌కు ఇండియానా యొక్క మొట్టమొదటి విమాన సర్వీసుతో సహా అనేక కొత్త మార్గాల కోసం విమాన సేవల ప్రయ త్నాలకు సీన్ దోహదపడ్డారు. విమా నాశ్రయం యొక్క ప్రత్యేక ఈవెంట్ వ్యూహానికి నాయకత్వం వహిస్తూ ఎన్ బి ఏ ఆల్ స్టార్ వీకెండ్, సంపూర్ణ సూర్యగ్రహణం, యు ఎస్ ఒలింపిక్ స్విమ్ ట్రయల్స్ టేలర్ స్విఫ్ట్ ఎరాస్ టూర్ మెన్స్ ఫైనల్ ఫోర్ మరిన్నిం టి కోసం సీన్ అదనపు సర్వీసును సంపాదించారు. గర్వించదగిన పర్డ్యూ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అయిన సీన్, తన సొంత ఊరి వి మానాశ్రయం కోసం ఈ సంతృప్తి కరమైన పని చేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉన్నారు. పవన్ విష్ణు కిరణ్ మేదరమాటి
మెటీరియల్ సైన్స్ ఆర్ అండ్ డి టె క్నీషియన్
ప్లాస్టిక్ రీసైక్లింగ్
సీన్ ఓ'డెల్

**ఎయిర్ సర్వీస్ డెవలప్‌మెంట్ అనలిస్ట్**

ఇండియానాపోలిస్ విమానాశ్రయ అథారిటీ ప్రస్తుతం రీచర్చి తోసొంత దేశం లో విమానాశ్రయం, వ్యర్థలా రిసైక్లింగ్ ప్లాంట్ ఏర్పాటు కు సన్న ద్ధం కావడం తో పలువురు ప్రశంస లు గుప్పించారు

# అమలాపురం డంపింగ్ యార్డ్ కు 15 ఎకరాలు కావాలి





- **మంత్రికి ఎమ్మెల్యే ఆనందరావు వినతి**

**అమలాపురం(మనసులో మాట) మే 31:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం లో ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ పట్టణం లో ఉన్న చెత్తవేయడానికి స్థలం సరిపడటం లేదని వేరే ప్రాంతంలో డంపింగ్ యార్డ్ కు 15 ఎకరాల అవసరమై ఉంటుందని మంత్రికి ఎమ్మెల్యే ఆనందరావు విన్నవించుకున్నా రు. ఆదివారం అమలాపురం లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సం దర్భంగా స్థానిక ఎమ్మెల్యే అయి తాబత్తుల ఆనందరావు మంత్రికి సాధారణ స్వాగతం పలికారు. అనంతరం అమలాపురం పురపా లక శాఖ నుండి సుమారు రెండు కోట్ల యాభై లక్షలతో ఎర్ర వంతె నుండి నల్ల వంతెన వరకు నిర్మిం చబోయే సిమెంట్ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే పట్టణం లో నిర్మించబోయే మరో రెండు వంతెనలకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం మెట్ల రమణబాబు ఇంటి వద్ద ఏర్పాటుచే సిన సమావేశంలో మంత్రి మాట్లా డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ప్ర స్తుతం అమలాపురం పట్టణంలో డంపింగ్ యార్డ్ కు 15 ఎకరాలు స్థలం అవసరమని మంత్రికి సూచించారు. జిల్లా ముఖ్య కేం ద్రమైన అమలాపురం పట్టణం లో ప్రస్తుతం రోడ్లు ఇరుకుగా ఉన్నాయని పాఠశాలలు తెరిచిన తర్వాత అలాగే వివాహ కార్యక్ర మాలు జరిగే సమయంలో రోడ్లు పూర్తిగా ట్రాఫిక్ సమస్యలతో ప్రజల చాలా ఇబ్బంది పడుతు న్నారని రోడ్లు వెడల్పు చేయ డానికి 83 కోట్ల రూపాయలు అవసరమవుతుందని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు .అలాగే అమలాపురం పుర ప్రజలకు కోటి లీటర్ల మంచినీరు అందించడాని కి మరో 30 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని మంత్రికి సూచించగా ఆయన సానుకూ లంగా స్పందించి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై వివరించి నిధులు మంజూరు చేయడానికి కృషి చే స్తానని మంత్రి హామీని ఇవ్వగా ఎమ్మెల్యే ఆనందరావు మంత్రి కి అభినందనలు తెలిపారు.

## ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం



**కాకినాడ (మనసులో మాట) మే 31**

కాకినాడ లోని రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ వద్ద గల శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయ 36వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని పేదలకు అన్నదానం నిర్వహించారు . ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడు తూ సమస్త సృష్టికి మూలం ఆది పరాశక్తి అయిన దుర్గమ్మ అని తెలిపారు . జగన్మాతను పూజిస్తే సకల దేవతలను పూజించిన ట్లేనని అన్నారు. దుర్గాదేవి ఆల యాన్ని నిర్మించి నిర్వహిస్తున్న లక్కోజు వెంకటరమణ భక్తిశ్రద్ధ లతో పూజించడంతో పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారి ఆశీస్సు లు పొందుతున్నారని అన్నారు. తిక్కా సత్తిబాబు మాట్లాడుతూ భక్తులు కోరుకునే కోరికలను తీర్చే అమ్మవారిగా దుర్గమ్మ విశిష్ట ప్రాచుర్యం పొందారని అన్నారు. భక్తులు విశ్వాసంతో అమ్మవారిని దర్శించుకుంటార ని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం ప్రసాద్ నాయుడు బుద్ధరాజు సత్యనారాయణ రాజు నిమ్మకా యల వెంకటేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు

## ప్రజా పౌర సేవలలో అధికారులు ప్రజల ప్రశంసలు పొందాలి




- **కాకినాడ జిల్లా కలెక్టర్**

**కాకినాడ (మనసులో మాట) మే 31**

వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందిస్తున్న సేవల పట్ల ప్రజ లలో సానుకూల అభిప్రాయం హర్షాలను చూరగొనేలా మరింత సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు.

ఆదివారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో ఆయన జిల్లా అధికారులతో సమావేశం నిర్వ హించి ఆయా శాఖల ద్వారా అం దిస్తున్న పౌర సేవలపై పాజిటీవ్ పబ్లిక్ పెర్సెప్షన్ స్థాయిని సమీ క్షించారు. ఇందులో భాగంగా అన్న కాంటీన్లు, బిసి, ఎస్సీ హాస్టళ్లు, సిఎంఆర్ఎఫ్, అర్బన్, రూరల్ త్రాగనీటి సరఫరా, పా రిశుద్యం, మద్యాహ్న భోజనప థకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ధాన్యం సేకరణ, రేషన్ కార్డులు, ఆర్ఓఆర్ సర్వే, స్వయంసహాయ బృందాలకు రుణాలు, కాలుష్య నియంత్రణ తదితర అంశాలలో ప్రజా సానుకూల అభిప్రాయ స్థాయిలను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సగటు స్కోరు కంటే జిల్లాలో తక్కువ స్కోరు నమోదైన శాఖల అధికా రులతో తగ్గుదలకు కారణాలను విశ్లేషించారు. ఆయా సేవల పరంగా గుర్తించిన లోపాలను చక్కదిద్ది, వచ్చే నెల నాటికి అన్ని అంశాలలో మెరుగైన స్కోర్లు సా ధించాలని ఆదేశించారు. నాణ్య మైన సేవలను అందించడంతో బాటు, సేవలు అందుకుంటున్న ప్రజలతో స్నేహ, సౌహార్ద్ర పూర్వ కమైన వ్యవహార శైలిని అనుస రించాలని, ప్రభుత్వ పాలన పట్ల ప్రజలలో హర్షాన్ని పెంపొందిం చాలని జిల్లా కలెక్టర్ అధికారుల ను కోరారు. ఈ సమావేశం లో జడ్పి సిఈఓ వివివిఎస్.లక్ష్మణ రావు, కాకినాడ మున్సిపల్ కమీ షనర్ ఎ.వివి.సత్యన్నారాయణ, సిపిఓ పి.త్రినాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA

## నేడు పీజీఆర్ఎస్ రద్దు: కలెక్టర్



**కాకినాడ (మనసులో మాట) మే 31**

జూన్ 1 వ తేది సోమవారం నాడు కాకినాడ జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 1 వ తేది సోమవారం నాడు పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా తుని మండలం చామవరంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన దృష్ట్యా జిల్లా స్థాయిలో జరిగే పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రజలు, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అర్జీదారులు తమ అర్జీలను ఆన్ లైన్ పోర్టల్ వెబ్సైట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే అర్జీదారులు ఇదివరలో తాము దాఖలు చేసిన అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా తమ ఫిర్యాదు పరిష్కార స్థితి గురించి సమాచారం తెలుసుకోవడానికైనా 1100 ఫోన్ నెంబరును సంప్రదించవచ్చనని కలెక్టర్ తెలిపారు

## మున్సిపల్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



- •మధురస్మృతులను నెమరువేసుకున్న 1984-85 పదో తరగతి స్నేహితులు

**పిఠాపురం, (మనసులో మాట)మే 31:**

పిఠాపురం పట్టణంలోని ఆంధ్ర కేసరి ప్రకాశం మున్సిపల్ పాఠశాలలో 198485 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఆదివారం స్థానిక విరవాడ రోడ్డులో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత స్నేహితులంతా ఒకే చోట కలవడంతో అక్కడ ఎంతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ పాఠశాల రోజుల్లోని తమ మధురస్మృతులను నెమరువేసుకున్నారు. నాటి విద్యాభ్యాసం, గురువుల గుర్తులను ఆనందంగా పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇంద్రగంటి సోమయాజులు, కొజ్జారపు సూర్యనారాయణ, కొత్త సూరన్న, పైండా రాజా తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రికి మరో మణిహారం కానున్న మహాలక్ష్మి మార్కెట్





- **అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శరవేగంగా నిర్మాణం..**
- **మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల..**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

రాజమహేంద్రవరం నగరానికి మరో మణిహారం మహాలక్ష్మి మార్కెట్ అవుతుందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఆదివారం మోరంపూడి జంక్షన్ వద్ద ఉన్న మహాలక్ష్మి మార్కెట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గోరంట్ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శరవేగంగా మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సుమారు 400 షాపులతో అన్ని రకాల వ్యాపార సంస్థలతో అతి పెద్ద మార్కెట్ గా అవతరించబోతోందని తెలిపారు. పార్కింగ్, రోడ్లు, డ్రెయినేజీలు, విద్యుత్తు వంటి సదుపాయాలతో మోడ్రన్ మార్కెట్ గా అవుతుందని, రాబోయే రోజుల్లో సిటీ నలుమూలల నుండి అనేక వ్యాపారాలు ఇక్కడికి వస్తాయని అన్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుతూ వ్యాపారులు, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి మార్కెట్ అధ్యక్షుడు నిమ్మలపూడి గోవిందు, కార్యదర్శి గొల్లపూడి కామేశ్వరరావు,

**కోశాధికారి భవర్లాల్,**

గౌరవ సలహాదారుడు కూర్మదాసు ప్రభాకర్, కోటా సుబ్రహ్మణ్యం, వల్లేపల్లి బాబు ఖాన్ చౌదరి, చల్లా శివ, నాగేంద్ర, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళకు నిలువెత్తు నీరాజనం

- **శోభిత్ వర్మ జ్ఞాపకార్థం నెలనెలా సత్కారం**
- **రాజమహేంద్రవరంలో కళాకారులకు అరుదైన గౌరవం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

కళల పరిరక్షణే ధ్యేయంగా శోభిత్ వర్మ ఛారిటబుల్ ట్రస్టు అపూర్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. కీ.శే. చల్లగాలి శోభిత వర్మ జ్ఞాపకార్థం ఏర్పాటైన ఈ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆరుగురు కళాకారులను ఎంపిక చేసి ఘనంగా సత్కరిస్తున్నారు. యువత లో కళలపై ఆసక్తి పెంచడం, కళాకారులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల కార్యక్రమం 6వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు స్థానిక శ్రీ జ్ఞాన సరస్వతీ ఘాట్ లో జరగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్నీస్‌పేట గ్రంథాలయం డైరెక్టర్ పాలవలస బాబ్జి మాస్టర్, ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, ఆంధ్ర టైమ్స్ దినపత్రిక ఎడిటర్ నల్లూరి గిరిబాబు హాజరు కానున్నారు. ఈ నెల సన్మాన గ్రహీతలుగా టిక్‌టాక్ దుర్గారావు, ఉద్దానం మ్యూజిక్ ప్రసాద్, చాగంటి లలిత, సింహాద్రి కోటిలింగేశ్వరరావు, ఈర్ల సంజీవ నాయుడు, డాక్టర్ గిరిజాల సోమరాజు నాయుడు ఎంపిక య్యారు.

కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా టిక్ టాక్ దుర్గారావుచే స్పెషల్ షో, సినీ పాటలు, ఇంద్రజాలం ప్రదర్శన ఉంటుంది. అనంతరం కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తారు. ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ చల్లగాలి శ్రీనివాస్ వర్మ, సహాయ అధ్యక్షుడు శ్రీ జ్ఞాన సరస్వతీ పీఠం వ్యవస్థాపకుడు తోట సుబ్బారావు, సహాయ సలహాదారుడు ఎం కృష్ణమాచార్యులు, గౌరవ సలహాదారుడు పాబోలు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రస్టు కార్యవర్గం కోరింది. నెలనెలా ఇలా కళాకారులను గుర్తించి సత్కరించడం రాష్ట్రంలోనే అరుదైన విషయమని పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తండ్రి బాటలోనే తనయుడు





**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 31:**

తండ్రి బాటలోనే తనయుడు మహేష్ బాబు పయనిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు సింగం సుబ్బారావు అన్నారు. సింగం బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి తాడేపల్లిగూడెం శేషమహల్ సెంటర్లో స్వర్గీయ ఘట్టమనేని కృష్ణ జయంతి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సినీ హీరోగా కృష్ణ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. నాడు ప్రొడ్యూసర్లను సైతం ఆయన ఆదుకున్నారని గుర్తు చేశారు. ఆయన బాటలోనే తనయుడు మహేష్ బాబు సినీ రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నట్లు తెలిపారు. ఎంతో మంది పేదలకు గుండె శస్త్ర చికిత్సలను చేయించి, ఆదర్శంగా నిలిచారన్నారు. కృష్ణ, మహేష్ బాబు సినీ రంగానికి మకుటం లేని మహారాజులని పేర్కొన్నారు. మహేష్ బాబు ఫ్యాన్స్ వన్ టౌన్ కార్యదర్శి వల్లీ రాజేష్, టూ టౌన్ కార్యదర్శి షేక్ నాగూర్, సుధాకర్, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలి

- **డీఎస్సీ అక్రమాలకు ఇసుక పేరుతో డైవర్షన్**
- **టీచర్ రిక్రూట్మెంట్ స్కాంలో మంత్రి లోకేష్ అడ్డంగా దొరికిపోయాడు**
- **దానికి సమాధానం చెప్పకోలేక డైవర్షన్ పాలిటిక్స్**
- **మాజీ ఎంపీ మార్గాని భరత్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో టీచర్ రిక్రూట్మెంట్ స్కాం జరిగినట్టు ఆధారాలతో సహా వెలుగులోకి రావడంతో దానికి సమాధానం చెప్పుకునే ధైర్యం లేక గత ప్రభుత్వంలో ఇసుక అక్రమాలు అంటూ మరో డైవర్షన్ పాలిటిక్స్ కు కూటమి ప్రభుత్వం తెర లేపిందని వైఎస్సార్సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇసుక అక్రమాల గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నాయకులకు లేదని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా అత్యంత పాదర్శకంగా ఈ టెండర్లు నిర్వహించి ప్రభుత్వ ఖజానాకి రూ.4 వేల కోట్లు వచ్చేలా చేశామని చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో 'ఉచిత ఇసుక' అంటూ ఆ డబ్బు ప్రభుత్వ ఖజానాకి రాకుండా నాయకులు జేబులు నింపుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ మూలనైనా ఉచితంగా ఇసుక లభిస్తోందా అని ఆయన ప్రశ్నించారు. 201419 మధ్య గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కూడా ఐదేళ్లలో ఇసుక పేరుతో 19 జీవోలు ఇచ్చి రకరకాలుగా ఇసుక దోపిడీకి పాల్పడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వానికి రూ.5.4 వేల కోట్ల ఆదాయం తీసుకొచ్చిన వైఎస్సార్సీపీ ఇసుక విధానంలోనే దోపిడీ జరిగి ఉంటే, ఉచిత ఇసుక అంటూ ఖజానాకి ఒక్క రూపాయి కూడా లేకుండా చేస్తున్న కూటమి వల్ల ఇంకెంత నష్టం జరిగి ఉండాలని ప్రశ్నించారు. గోదావరి జిల్లాల పరిధిలో ఒక్కో ఎమ్మెల్యే ఇసుక ద్వారా నెలకు రూ. కోటి సంపాదిస్తున్నారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక వారి బాగోతాలన్నీ బయటపెట్టి చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని మార్గాని భరత్ హెచ్చరించారు.



**80 లక్షల టన్నుల ఇసుక నెల రోజుల్లో లేపేశారు..**

ఒకపక్క డీఎస్సీ అక్రమాల గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతుంటే దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ అంటూ మరో డైవర్షన్ పాలిటిక్స్ కు కూటమి ప్రభుత్వం తెరలేపిందన్నారు. గత ప్రభుత్వంలో 5.08 కోట్ల టన్నుల ఇసుకను అక్రమంగా తవ్వేశారంటూ అధికార పార్టీకి అనుకూల పత్రికలో రాయించి ఒక అక్రమ కేసును సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక అక్రమాల గురించి చంద్రబాబు అండ్ కో మాట్లాడటమే పెద్ద జోక్ అని, ఉచిత ఇసుక అని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం, రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక దొరుకుతుందేమో చూపించాలని డిమాండు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఏడాదికి రూ.750 కోట్ల చొప్పున, ఐదేళ్లలో నాలుగు వేల కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు. కానీ ఇప్పుడు మరి ఆ డబ్బంతా ఎక్కడకు పోయింది? ఎవరి జేబులోకి వెళ్లిందో చెప్పాలన్నారు. మా ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవి, ఇప్పుడు అదికూడా లేదని మండిపడ్డారు. అధికార దుర్వినియోగంతో ఇసుక చుట్టూ ఒక మాఫియాను ఏర్పాటు చేసి మొత్తం దోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం దిగి పోయే నాటికి స్టాక్ యార్డుల్లో నిల్వ ఉంచిన 80 లక్షల టన్నుల ఇసుకను కూటమి ప్రభుత్వం వచ్చి నెల రోజులు గడవక ముందే సగం ఇసుకను టీడీపీ నాయకులు కాజేశారని ఆరోపించారు. గోదావరి జిల్లాల్లో ఒక్కో ఎమ్మెల్యే కేవలం ఇసుక ద్వారానే నెలకు రూ. కోటి సంపాదిస్తున్నారని భరత్ ఆరోపించారు.

**ఇసుక విధానంపై రోజుకో మాట..**

"చంద్రబాబు, ఆయన ఎల్లో మీడియా వాదించినట్టుగా గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో 5.08 కోట్ల టన్నుల ఇసుకను అక్రమంగా తవ్వేశారనేది వారి దృష్టిలో నిజమే అయినా, ప్రభుత్వానికి ఇసుక ద్వారా రూ.4 వేల కోట్ల ఆదాయం వచ్చింది. అదే ఉచిత ఇసుక అని ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం ద్వారా ఇంకెన్ని వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకి నష్టం జరిగి ఉండాలి? ఈ రెండేళ్లలో ఎంత ఇసుకను దోచేశారు. ఆ డబ్బంతా ప్రభుత్వ ఖజానాకి చేరకుండా ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు?" చెప్పాలన్నారు. ఇప్పుడే కాదు, 201419లో కూడా మధ్య ప్రభుత్వ ఖజానాకు ఒక్క రూపాయి కూడా ఆదాయం రానీయకుండా పక్కా అవినీతి పథక రచనతో ఇసుకను దోచేశారు. అదే వ్యవహారం ఇప్పుడు కూడా నడుస్తోందన్నారు. ఆ రోజుల్లో ఇసుక బాధ్యతలను మొదట ఏపీఎండీసీకి అప్పగించారు. ఆ తర్వాత డ్వాక్రా సంఘాలకు ఇస్తున్నామన్నట్టుగా బిల్డప్ ఇచ్చారు. రెండు నెలలు కాకుండానే దాన్నీ రద్దు చేసి టెండర్లు నిర్వహిస్తామన్నారు. చివరకు ఎలాంటి చట్టబద్ధత లేకుండా ఉచిత ఇసుక పేరుతో ఒకే ఒక్క మెమో ఇచ్చి అప్పనంగా వారి మనుషులకు అప్పగించారని, మొత్తంగా 19 జీవోలు ఆ ఐదేళ్లలో ఇచ్చారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూటమి నాయకుల ఇసుక దందాను ఖచ్చితంగా వెలుగులోకి తీసుకొచ్చి అందుకు కారకులైన వారిని చట్టపరంగా శిక్షించేదాకా పోరాడుతాం అన్నారు.

**నాడు పారదర్శకంగా ఇసుక ఈ టెండర్లు.. ఖజానాకి రూ.4 వేల కోట్ల ఆదాయం**

"గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అత్యంత పారదర్శకంగా ఇసుక విధానాన్ని అమలు చేశాం. దోపిడీలకు అడ్డుకట్ట వేసి ఇటు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, అటు వినియోగదారునికీ సరసమైన ధరకు అందేలా కేంద్ర ప్రభుత్వ ఫ్లాట్ పాం మీద ఈటెండర్లు నిర్వహించాం. రీచ్ ల వద్ద ఆపరేషన్ ఖర్చులతో కలిపి టన్ను ఇసుకను రూ.475కే సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ. 375లు నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి చేరేది. రవాణా ఛార్జీలతో కలిపి ప్రతి నియోజకవర్గానికీ ఇసుక రేట్లను ప్రకటించాం. వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని నిరంతరం దుమ్మెత్తి పోసే పత్రికల్లో కూడా నియోజకవర్గాల వారీగా పారదర్శకంగా రేట్లపై ప్రకటనలు ఇచ్చాం. ప్రజలకు ఒక వైపు తక్కువ ధరకు ఇస్తూనే మరోవైపు రాష్ట్ర ఖజానాకు డబ్బులు వచ్చేట్టుగా చేశాం. రేట్లపై సెబ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేసి తప్పులకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు తీసుకున్నాం. తద్వారా ఏడాదికి రూ.750 కోట్ల ఆదాయాన్ని ఖజానాకు వచ్చేలా చేశాం" అన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో చర్చించడానికి నారా లోకేష్ చేసిన సవాలును వైఎస్సార్సీపీ జాతీయ మీడియా అధికార ప్రతినిధిగా నేను స్వీకరిస్తున్నా. దీనిపై బహిరంగ చర్చకు ఎప్పుడు, ఎక్కడికి రమ్మన్నా రావడానికి నేను సిద్ధంగానే ఉన్నాను. డీఎస్సీలో మొదటి ర్యాంకు తెచ్చుకున్న నవీన్ అనే వ్యక్తికి ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సూటిగా చెప్పగలరా?.. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి రాలేదని చెబుతున్నారు. కానీ, ఇదే నవీన్ ప్రభుత్వం తన ఐడీని బ్లాక్ చేసి కాల్ లెటర్ రాకుండా చేసిందని హై కోర్టును కూడా ఆశ్రయించారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా మీడియా ముందుకొచ్చి వైఎస్సార్సీపీ, డీఎస్సీ రాసి ఉద్యోగం కోల్పోయిన అభ్యర్థుల ప్రశ్నలకు సమాధానాలు చెబితే డీఎస్సీలో ఎలాంటి మోసం జరగలేదని ప్రజలు నమ్ముతారు. స్పోర్ట్స్ కోటాలో ఎవరెవరికి ఉద్యోగాలు కేటాయించారు?.. ఏ నిబంధనల ప్రకారం వారికి ఉద్యోగాలిచ్చారో బయటపెట్టాలి. టీచర్ ఉద్యోగం కోసం రూ.15 లక్షలు వసూలు చేశారని బయటకొచ్చిన ఆడియో టేపుల ద్వారా స్పష్టంగా తేలిపోయింది. దీనికి కూడా మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలి. నిరుద్యోగులకు వివరణ ఇవ్వాలి" అని భరత్ డిమాండు చేశారు

# నేడు పీజీఆర్ఎస్.. రెవెన్యూ క్లీనిక్ ద్వారా ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

- **ప్రజలకు అందుబాటులో 1100 టోల్ ఫ్రీ నెంబరు**
- **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూసంబంధిత ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే డివిజన్ స్థాయిలో డివిజనల్ పరిపాలన అధికారులు, మండల స్థాయిలో తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల వినతులను స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయాల్లో నేరుగా అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. అదే విధంగా, ప్రజలు 'మీ కోసం' వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్‌లో లేదా 1100 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించిన సమాచారం, ఫిర్యాదుల వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం 95523 00009 నెంబరుకు ఫిర్యాదులు పంపి పౌర సేవలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆ ప్రకటనలో తెలిపారు.



## డీఎస్పీ భవ్య కిశోర్ కు ఏఎస్పీగా పదోన్నతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

రాజమహేంద్రవరం సౌత్ జోన్ డీఎస్పీగా పనిచేసిన గ్రూప్ 1(2018 బ్యాచ్) అధికారి సలికినిడి భవ్య కిషోర్‌కు ఏఎస్పీగా పదోన్నతి లభించింది. విధి నిర్వహణలో ఆమె చూపిన అంకిత భావం, ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ ప్రమోషన్ కల్పించింది. పదోన్నతి పొందిన ఆమెను మంగళగిరిలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదివారం ఆదేశించారు. ప్రస్తుతం భవ్య కిషోర్ ప్రసూతి సెలవులో ఉన్నారు.

## మాధవరాయుడుపాలెంలో ముగిసిన క్రికెట్ టోర్నీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం మాధవరాయుడుపాలెం గ్రామంలో గత కొన్ని రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన "అన్నందేవుల వీర వెంకట సత్యనారాయణ (చంటి) క్రికెట్ టోర్నమెంట్" హోరాహోరీ ఫైనల్ మ్యాచ్ తో ఘనంగా ముగిసింది. ఫ్రీడమ్ ఛార్టర్డ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ అన్నందేవుల మణింద్ర సౌజన్యంతో నిర్వహించిన ఈ మెగా టోర్నమెంట్‌లో కడియం చుట్టు పక్కల మండలాలతో పాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 32 జట్లు పాల్గొన్నాయి. శనివారం జరిగిన ఉత్కంఠ భరిత ఫైనల్ పోరులో కడియపులంక జట్టుపై కడియం జట్టు ఘన విజయం సాధించి విన్నర్ గా నిలిచింది. ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు భారీ నగదు బహుమతులను ప్రదానం చేశారు. విన్నర్ గా నిలిచిన కడియం జట్టుకు రూ.1,11,111ల నగదు బహుమతి, రన్నరఫ్ గా నిలిచిన కడియపులంక జట్టుకు రూ.55,555ల నగదు పురస్కారాన్ని అందజేశారు. అలాగే టోర్నీలో ప్రతిభ కనబరిచిన బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా క్రాంతి (రూ. 4,444), బెస్ట్ బౌలర్‌గా రామకృష్ణ (రూ. 3,333), మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నాగరాజు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేలా ఇలాంటి భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్ర టీడీపి నేత అన్నందేవుల చంటి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, కడియం మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి నాని, సీఐ అల్లు వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ అన్నందేవుల శ్రీనివాస్, నేతలు వట్టికూటి తమ్మారావు, కొత్తపల్లి బ్రహ్మాజీ పాల్గొన్నారు. టోర్నమెంట్ వ్యాఖ్యాతగా కేవీఆర్ నాయుడు వ్యవహరించగా, పలువురు ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్ లు, క్రీడా అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఫైనల్ మ్యాచ్‌ను ఆస్వాదించారు.

# పవన్ కళ్యాణ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని ప్రకటించుకోవాలి

- ఆయన మాటలకు చేతలకు పొంతన లేకపోతోంది
- కులాల మధ్య చిచ్చులకు పవనే కారణం అవుతున్నారు
- కాపులే లేకుంటే ఈ సెలబ్రిటీ చిరునామా మీకు దక్కేనా పవన్?
- ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సూటి ప్రశ్నలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 31:**

'ఓడ మల్లన్న బోడి మల్లన్న'.. సామెతకు పవన్ కళ్యాణ్ 24 క్యారెట్స్ వంటి వారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఏద్దేవా చేశారు. ఏ నాయకుని వెంట పడని కుల సమస్య వివాదాలు ఒక్క పవన్ కళ్యాణ్ చుట్టూనే ఎప్పుడూ తిరుగుతుంటాయని.. "నేను కుల నాయకుడిని కాదు".. అంటూనే అనేక సమావేశాల్లో కులాలు కోసం మాట్లాడటం పవన్ కళ్యాణ్ ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు. నాలుగైదు రోజుల క్రితం రాజమహేంద్రవరం విచ్చేసిన సందర్భంగా తన పార్టీ బీసీ సమావేశం పెట్టి కాపు నాయకులను విమర్శించటం పవన్ కళ్యాణ్ కే చెల్లుతుందన్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయ ఆరంగేట్రం నుండి కాపు నేత పిల్లా వెంకటేశ్వరరావును ఉద్దేశిస్తూ కాపులు మద్దతు ఎవరడిగారని పవన్ అప్పుడు ఘాటుగా స్పందించారన్నారు. సీనియర్ నేత ముద్రగడను, దాసరి రాము, అంబటి రాంబాబు.. ఇలా ఎంతో మంది కాపు నేతలను లక్ష్యంగా చేస్తూ కాపుల మద్దతు తనకు వద్దు అన్నట్టుగా పవన్ కళ్యాణ్ అనేక సందర్భాల్లో హేళనగా మాట్లాడేవారన్నారు. 2019 2024 ఎన్నికల్లో కనీసం కాపు కుల భావంతోనైనా నాకు ఓట్లు వేసి గెలిపించండని ప్రాధేయపడే ధోరణిలో విజ్ఞప్తి చేసుకున్న పవన్ కళ్యాణ్.. నేడు ఆ ఘటనను మరచి మాట్లాడటం దురదృష్టకరమని మేడా అన్నారు. గతంలో గాజువాక, భీమవరంలో పోటీ చేయటానికి కారణం ఎక్కువ శాతం కాపుల ఓటింగ్ ఉందనే కదా.. ఆ తరువాత మాజీ ఎమ్మెల్యే వర్మ త్యాగంతో పిఠాపురంలో పోటీ చేసింది కాపు ఓటర్లు వున్నారనే కదా.. ఎన్నికల సమయంలో కాపులను ఓట్ల కోసం యాచించటం.. తరువాత నేను కుల నాయకుడిని కాదు అని చెప్పుకోవటం పవన్ కళ్యాణ్ కు పరిపాటిగా మారిందని వ్యాఖ్యానించారు. అనాదిగా కాపులు పవన్ కళ్యాణ్ వంటి నేతలను నమ్మి మోసపోతున్నారన్నారు. పవన్ కళ్యాణ్ వంటి కుహనాలు అంతా కాపులేనా అనే సందేహాలు వెంటాడుతున్నాయన్నారు. కులాన్ని ప్రచార అస్త్రంగా చేసుకుని రాజకీయాలను ఆశించే వారు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పని సరిగా ప్రకటించుకోవాలని, పవన్ కళ్యాణ్ కూడా తన కుల ధ్రువీకరణ పత్రాన్ని రుజువు చేసుకోవాలని డిమాండు చేశారు. "నేను ఎవ్వరికీ బయపడను..తనకు కులం ఆపాదించవద్దు".. అంటూనే పవన్ కళ్యాణ్ భయపడుతుంటారని, కులం వివాదాలను రెచ్చగొడుతుంటారన్నారు. కుల ఓటర్లను రెచ్చగొట్టి ఆ వర్గం ఓట్లను కాజేస్తుంటారని మేడా ఆరోపించారు. పిఠాపురం ఎన్నికల్లో "నన్ను అసెంబ్లీకి పంపించండి అర్జిస్తున్నాను.. యాచిస్తున్నాను" అని పిఠాపురం కాపు ఓటర్లను యాచించిన పవన్ కళ్యాణ్ మరిచిపోయారా?..అని మేడా ఈ సందర్భంగా గుర్తు చేశారు.



పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన నుండి ఏ ఒక్క మాటైనా పోషించుకున్నారా?, చెప్పిన ప్రతి మాట అబద్ధాలే కదా..చివరికి కట్టప్ప పాత్రతో కూటమి సర్కార్ లో రాజకీయ స్థానం సుస్థిర పరచుకున్నారని, చేగువీరా నుండి మొదలు పెట్టి భగత్ సింగ్ , సుభాష్ చంద్రబోస్ దగ్గర ప్రస్తుతం ఆగారన్నారు. ఆఘోరాలను, పవన్ కళ్యాణ్ వంటి నిలకడ లేని వారికి అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రజల దృష్టి మళ్ళించే విధంగా ఆంధ్ర తెలంగాణా లో కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలు కిరాయి వార్త కథనాలకు నిత్యం సిద్ధంగా వుంటూ సామాజిక ఉన్మాదాన్ని ఈ రకమైన ఒక వర్గం మీడియా వీరిని ప్రోత్సహిస్తుంటారని, పవన్ కళ్యాణ్ కారణంగా ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు భావితరాల అభ్యున్నతి కోలుకోలేని విధంగా నష్ట పోతుందని మేడా ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సొంత ప్రయోజనాలు కోసం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నడూ కనీసం ఉనికిని కూడా చాటలేదని, పవన్ కళ్యాణ్ పార్టీలో నిలకడ లేని నేత ఎవరైనా వున్నారంటే అది పవన్ కళ్యాణ్ మాత్రమే అన్నారు. ఆ పార్టీకి బలం అభిమానులైతే.. బలహీనతలు పవన్ కళ్యాణ్ అని భావించాలన్నారు. ఒకే ఒక్క సినిమా కారణం, కుల అభిమానంతో మాత్రమే అభిమానులు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తున్నారని.. ఈ మధ్య వేదిక మీద నుండే నేరుగా ఉపన్యాసాల్లో నేను లింగమనేని, నాదెండ్ల మనోహర్ తోనే వుంటాను.. మిమ్మల్ని నమ్మితే పారిపోతారు అని నేరుగా అభిమానులను ఉద్దేశిస్తు వారి ఆత్మ గౌరవాన్ని గాయపరిచినా బాధపడకుండా పవన్ కళ్యాణ్ మాటలకు చప్పట్లు కొట్టడాన్ని గమనిస్తున్న మేధావులు, విద్యావంతులు ఆశ్చర్యానికి గురయ్యారని ఈ సందర్భంగా మేడా గుర్తు చేశారు. అభిమానులను, పార్టీ శ్రేణుల త్యాగాలను పవన్ కళ్యాణ్ అవమానిస్తూ మాట్లాడినా చప్పట్లు కొట్టేవారిని చూస్తున్నప్పుడు అమ్మా భగవాన్ మత్తు.. భక్తులు విన్యాసాలు గుర్తొస్తున్నాయని, పవన్ కళ్యాణ్ కులాలను రెచ్చగొడుతూనే తను కొనసాగుతున్న కులాన్ని తక్కువ చేస్తూ మాట్లాడటంలో పవన్ కళ్యాణ్ ఒక రకమైన వ్యూహ నేర్పరి అన్నారు. పవన్ కళ్యాణ్ కు చంద్రబాబు కూటమిలో దక్కిన అవకాశం కాపు కులం నుండి కాదని నిరూపించుకో గలరా అని మేడా నేరుగా ప్రశ్నించారు.

పవన్ కళ్యాణ్ ఎదుగుదలకు కాపులు కాదని నేడు కబుర్లు చెప్పటం 'ఓడ మీద ఉన్నప్పుడు ఓడ మల్లయ్య ఓడ దిగిన వెంటనే బోడి మల్లయ్య' అనే పాత సామెత నేడు పవన్ కళ్యాణ్ కు సరిపోతుందన్నారు. కాపుల ఓట్లు అక్కరలేదని ప్రకటించుకుంటున్న పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవరం, పిఠాపురంలో కాకుండా పులివెందుల, కర్నూల్ నియోజకవర్గాల్లో ఎందుకు పోటీ చేయలేక పోయారో కారణం చెప్పగలరా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ రాజమండ్రి వచ్చి పొల్యూషన్ కు సంబంధించి తన శాఖ తప్పిదమేనని మరచి పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ను ప్రశ్నించటం పలువురిని ఆశ్చర్యానికి గురించేసిందన్నారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లాకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఆమెను సైతం కాస్త దురుసుగా మాట్లాడిన సందర్భం రాజమండ్రి ప్రజల హృదయాలను గాయపరిచిందన్నారు. సీనియర్ నాయకుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఉద్దేశిస్తూ కూడా అహం భావంతో మాట్లాడిన వైఖరి పలువురు బుచ్చయ్య చౌదరి అభిమానులను మనస్థాపానికి గురిచేసిన ఘటనలు బాహాటంగా కనబడ్డాయన్నారు. కులాల మధ్య చిచ్చుకు ముమ్మాటికీ పవన్ కళ్యాణ్ వైఖరే కారణాలు అని మేడా ఉద్ఘాటించారు. కాపులు మోసపోవటానికి, వారి రాజకీయ భవిష్యత్తును నిర్వీర్యం చేయటానికి పవన్ కళ్యాణ్ ఒక పథకం ప్రకారం కొన్ని శక్తులతో కలసి కుట్ర పన్నుతున్నారని గ్రహించి కుల రహితంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యామ్నాయ రాజకీయ మార్పునకు కాపు సోదరులు అండగా ఉమ్మడి కార్యాచరణకు నిలవాలని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఆర్పీసీ సీనియర్ నేతలు డీవీ రమణమూర్తి, దుడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, దుడ్డే త్రినాద్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, కాకర ప్రసాద్, సుంకర వెంకట భాస్కర రంగారావు, చల్లా సాంబశివరావు, నున్న గణేష్, చల్లా అఖిల్, ఏడిద బాబులు, ఎస్ కే సుల్తాన్, ఎస్ కే జరినా, ఎస్కే జగిరా, ఎండీ కురంబి, ఎస్ కే సుభాని, నాగురి అన్నపూర్ణ , మాసా ప్రమీల, మాసా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ ఓపెన్‌లో స్వర్ణ చరిత్ర సృష్టించిన సాత్విక్ సాయిరాజ్




**కాకినాడ (మనసులో మాట) మే 31**

కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ స్టార్ రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ మరోసారి భారత క్రీడా చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నారు. సింగపూర్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పురుషుల డబుల్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో సింగపూర్ వేదికపై భారత బ్యాడ్మింటన్‌కు అరుదైన గౌరవాన్ని తీసుకు వచ్చారు. ప్రపంచ స్థాయి ఆటగాళ్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో సాత్విక్ సాయిరాజ్ తన భాగస్వామితో కలిసి అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించారు. వేగవంతమైన స్మాష్‌లు అద్భుత సమన్వయం, వ్యూహాత్మక ఆటతో ప్రత్యర్థులను నిలువరించి ఫైనల్‌లో విజయం సాధించారు. ఈ స్వర్ణ పతకం భారత బ్యాడ్మింటన్ చరిత్రలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచింది. అమలాపురం వంటి ప్రాంతం నుంచి ఎదిగి ప్రపంచ బ్యాడ్మింటన్‌లో అగ్రస్థానానికి చేరుకున్న సాత్విక్ సాయిరాజ్ యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సాధించిన ఈ ఘనతపై కోనసీమ జిల్లా ప్రజలు క్రీడాభిమానులు బ్యాడ్మింటన్ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు విజేతలను హృదయ పూర్వకంగా అభినందించారు. అమలాపురం యువకుడు సాత్విక్ సాయిరాజ్ అంతర్జాతీయ వేదికపై స్వర్ణ పతకం సాధించడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ప్రపంచ స్థాయిలో విజయాలు సాధిస్తున్న సాత్విక్ సాయిరాజ్ భారత యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో పాల్గొని భారతదేశానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఒలింపిక్స్ సహా ప్రధాన క్రీడా వేదికలపై కూడా దేశ జెండాను రెపరెపలాడించాలని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఆకాంక్షించారు. సాత్విక్ సాయిరాజ్ విజయంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా బ్యాడ్మింటన్ క్రీడకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు

## అమ్మ ప్రేమ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు

**కాకినాడ (మనసులో మాట) మే 31**

రెయిన్ బో క్లబ్ ప్రెసిడెంట్ రేవతి అధ్యక్షతన సెక్రటరీ ప్రమీల పుట్టినరోజు సందర్భంగా స్థానిక దుమ్ములపేట లో గల అమ్మ ప్రేమ వృద్ధుల ఆశ్రమంలో పెద్దల మధ్య కేక్ కటింగ్ జరిపించి అనంతరం పెద్దలకు భోజనం పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షుడు లక్ష్మి నాగేంద్ర అన్నారు . గత ఐదు సంవత్సరాలుగా సంస్థకు అండగా నిలుస్తూ, తనదైన శైలిలో ఎన్నో సేవా కార్యకమాలు నిర్వహిస్తూ, ఎంతో మంది పేదలకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందించడమే కాకుండా పలు సార్లు రక్తదానం చేసి ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపడం జరిగిందని అన్నారు. పార్టీల పేరుతో అనవసర ఆర్భాటాలకు పోకుండా తనకు తోచిన దానిలో పేదవారికి సహాయం అందిస్తున్నాని ప్రమీల పేర్కొన్నారు. తన పుట్టినరోజును పెద్దవారి మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పక్క వారికి సహాయం అందించినప్పుడే సమాజం మెరుగుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నాగేంద్ర, రేవతి, ప్రమీల, నాగేంద్ర కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# పొగాకు వినియోగంపై న్యాయ విజ్ఞాన సదస్సు

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 31**

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక ఉద్యమమునకు ప్రత్తిపాడు కోర్టుల తరుపున న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించడమైనది . ఈ సదస్సులో ప్యానల్ లాయర్ శ్రీ పిల్లి బలరాముడు పాల్గొని పొగాకు వాడటం వలన జరుగుతున్న నష్టమును ,వ్యాధులకు గురుగాపడుతున్న పరిస్థితులను, కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నటువంటి విషయంలను, స్వేచ్ఛ జీవనమునకు ఎదురవుతున్న అనారోగ్య విషయాలను, ఎదురవుతున్న కష్టములను కూలంకుషంగా




వివరించారు. ఈ సదస్సులో పాల్గొన్న కార్మికులకు, రోజువారి కూలీ వేతనపర్లకు పొగాకుతో అలవాటున్న ప్రజలకు వివరించడం జరిగింది అంతేకాకుండా చట్టాలపై ఉన్నటువంటి సమస్యలను వయోవృద్ధుల చట్టం, మహిళా దాంపత్య జీవిత చట్టాలు, బాల్యవివాహములు, మైనర్ పిల్లల పట్ల వివక్ష కలిగి ఉన్నటువంటి పరిస్థితిలను చట్టాలను, ప్రజల వ్యక్తిగత సమస్యలు గురించి ,ఉపాధి జాబు కార్డు గురించి, భూ సమస్యల గురించి, అధికారుల నిర్లక్ష్యం గురించి ,ప్రజలకు జీవన విధానాలకు నష్టం వాటిలినట్లయితే ప్రతి శనివారము వచ్చి కోర్టులో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సంబంధిత న్యాయబద్ధమైన అంశాలను

తీసుకొని సంబంధిత అధికారులను పిలిపించి న్యాయం జరిగేటట్టుగా చట్టాల ద్వారా కోర్టు దోహదం చేస్తుందని ఈ సదస్సులో వివరించడమైనది ఈ సదస్సు నందు ప్రజలు పాల్గొనే వారి యొక్క సమస్యలను వివరించి ఉన్నారు

# కాకినాడ ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లో క్రికెట్ సంబరాలు

- **వేలాదిగా ప్రేక్షకుల హాజరు**

**కాకినాడ (మనసులో మాట) మే 31**

కాకినాడ జిల్లా క్రీడా సంస్థ (డీఎస్ఏ) మైదానంలో నిర్వహించిన ఐపీఎల్ 2026 ఫ్యాన్ పార్క్ కార్యక్రమం క్రికెట్ అభిమానులతో కిటకిటలాడింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆధ్వర్యంలో, రాజ్యసభ సభ్యుడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీష్ బాబు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఫ్యాన్ పార్క్‌కు ఆదివారం వేలాది మంది అభిమానులు తరలివచ్చారు.

ఆదివారం సాయంత్రం జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) గుజరాత్ టైటాన్స్ (జీటీ) ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై వీక్షించేందుకు చిన్నారులు, యువత, మహిళలు, కుటుంబాలతో వచ్చిన ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం నుంచి నెలకొన్న చల్లని,



ఆహ్లాదకరమైన వాతావరణం ప్రేక్షకులకు మరింత ఉత్సాహాన్ని కలిగించింది. వాతావరణం అనుకూలంగా ఉండటంతో అభిమానులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మ్యాచ్‌ను పూర్తిస్థాయిలో ఆస్వాదించారు. మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై మ్యాచ్‌ను వీక్షిస్తూ ప్రేక్షకులు స్టేడియంలో కూర్చుని మ్యాచ్ చూస్తున్న అనుభూతిని పొందారు. ఫోర్లు, సిక్సర్లు బాదిన ప్రతిసారి అభిమానులు కేరింతలు కొడుతూ, తమ అభిమాన జట్లకు మద్దతుగా నినాదాలు చేస్తూ సందడి చేశారు. మ్యాచ్‌లోని ప్రతి కీలక ఘట్టానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన కనిపించింది. ప్రేక్షకుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు, ఫుడ్ స్టాల్స్, ఐపీఎల్ మెర్చండైజ్ స్టాల్స్, సంగీత కార్యక్రమాలు పలు వినోదాత్మక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దీంతో ఫ్యాన్ పార్క్‌కు వచ్చిన కుటుంబాలు, యువత వినోదాన్ని ఆస్వాదిస్తూ మ్యాచ్‌ను వీక్షించారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు దాదాపు 15 వేల మందికి పైగా ప్రేక్షకులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రేక్షకుల భారీ రద్దీతో డీఎస్ఏ మైదానం పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. కాకినాడలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌ను ఏర్పాటు చేసి క్రికెట్ అభిమానులకు ప్రత్యక్ష స్టేడియం అనుభూతిని కల్పించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌ను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్,ఎం ఎల్ సి పేరాబత్తుల రాజశేఖర ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడా ప్రముఖులతో కలిసి సానా సతీష్ బాబు భారీ తెరపై వీక్షించారు. చల్లని వాతావరణం, ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్, వినోద కార్యక్రమాలు కలిసి కాకినాడ ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌ను క్రికెట్ అభిమానులకు ఒక ప్రత్యేక క్రీడా వేడుకగా మార్చాయి. ఈ కార్యక్రమం కాకినాడలో క్రీడా ప్రియులకు చిరస్మరణీయ అనుభూతిని అందించింది

# బాటసారుల దాహార్తి తీరుస్తున్న చలివేంద్రాలు..

- **50 వ రోజుకు చేరిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం..**

**ఏలూరు, మే 31(మనసులో మాట)**

ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఏలూరు జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు తెలిపారు. స్థానిక పడమర వీధి గాంధీ మైదానం వద్ద 17 వ డివిజన్ ఇంచార్జి లక్కింశెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ఆదివారం



50 వ రోజుకు చేరిందన్నారు. ఈరోజు మజ్జిగ దాతగా జనసేన జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని వ్యవహరించారు. ఈ మజ్జిగ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణప్రసాద్ హాజరై మజ్జిగ పంపిణి చేశారు.. నగర అధ్యక్షులు వీరంకి పండు మాట్లాడుతూ వేసవి తీవ్రతను తట్టుకోవడానికి ఏలూరుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చొరవతో, జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆలోచనతో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 6 చోట్ల మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.